జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 27 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 201 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### టీనేజర్లలో డ్రగ్స్ ముప్పు పొంచివుంది

- డ్రగ్స్ బారిన పడే కారణాలను గుర్తించాలి
- వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి!
- సీజేఐ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- టీనేజర్లలో డ్రగ్స్ ముప్పుపై ఆందోళన

దేశంలో ఉన్న టీనేజర్స్‌లో 20 శాతానికి పైగా మంది మాదకద్రవ్యాల బారిన పడే ముప్పును

మిగతా 2లో..

### ఆదిలాబాద్ రిమ్స్ కు మహర్దశ..

**మౌళిక వసతుల కల్పనకు 11.10 కోట్లు మంజూరు**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం (ఎస్ఎన్‌సీయూ)లో చోటుచేసుకున్న ఘటనలో బాధితులైన చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అండగా ఉంటాయని, అవసరమైన వైద్య సేవలు, సహాయక

మిగతా 2లో..

## నిర్ణయాలన్నీ
# ఏకగ్రీవమే..

- మా మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవు
- కీలక నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే..
- నిర్వాచన్ సదన్‌లో కమిషనర్లు భేటీ
- సర్‌పై భిన్నాభిప్రాయాలపై స్పష్టత




కేంద్ర ఎన్నికల సంఘం అంతర్గత విభేదాలపై గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై ఎట్టకేలకు స్పష్టత వచ్చింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ, కమిషన్ అంతర్గత వ్యవహారాలపై మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో శనివారం ఢిల్లీలోని నిర్వచన్ సదన్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం ముగ్గురూ కలిసి ఉన్న ఫోటోను జతచేస్తూ ఎన్నికల సంఘం ఓ సమగ్ర ప్రకటనను మిగతా 2లో..

### జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్

- సెప్టెంబర్ 30న ఇండి కూటమి పార్టీల కీలక భేటీ!
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అభిశంసన నోటీసుపై చర్చ
- ప్రతిపక్షాల నుంచి కొనసాగుతున్న విమర్శల పర్వం

కేంద్ర ఎన్నికల సంఘంలో సభ్యుల మధ్యే అభిప్రాయ భేదాలు ఉన్నట్లు జాతీయ మీడియాలో కథనాలు రావడం, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ విధానంపై ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఇప్పుడు ప్రతిపక్ష ఇండి కూటమి కీలక సమావేశానికి సిద్ధమవుతోంది. ముఖ్యంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని మిగతా 2లో..



## మన్మోహన్ సింగ్‌కు
# భారతరత్న ఇవ్వాలి

- తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి
- దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టి మహనీయుడు
- తన విజ్ఞానాన్ని దేశానికే అంకితం చేశారు
- ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్ డిమాండ్
- గచ్చిబౌలిలో మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ

భారతదేశం గర్వించదగ్గ జాతిరత్నం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని, ఆయన స్ఫూర్తిని జెన్‌జీ సహా భావితరాలకు అందించాలన్న సంకల్పంతోనే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శనివారం మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని సీఎం మిగతా 2లో..

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ..

- ప్రాజెక్టుల విషయంలో రాజీలేదు..
- నిపుణుల సూచనల మేరకే పునరుద్ధరణ
- బ్యారేజీల భద్రతను మరింత పటిష్ఠం చేస్తాం
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు ప్రాధాన్యత
- సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తాం
- అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాం
- అక్టోబరు 5న నివేదిక కమిటీకి సమర్పిస్తాం
- నవంబరు మధ్య నుంచి పనులు ప్రారంభం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీటి పారుదల శాఖ అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్షలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. “2027 వర్షాకాలానికి ముందే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల మరమ్మతు పనులు పూర్తి చేస్తాం. అక్టోబర్ 5న సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సాంకేతిక పర్యవేక్షణ కమిటీకి డిజైన్లు సమర్పిస్తాం.. కమిటీ అనుమతులు వచ్చిన వెంటనే పనులు మొదలుపెడతాం... ప్రాజెక్ట్ భద్రత, నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు.. మిగతా 2లో..



## ప్రశాంతంగా ముగిసిన
# నిమజ్జనం..

**అన్ని శాఖల సమన్వయంతో ఘట్టం పూర్తి**

- 2లక్షలకుపైగా విగ్రహాలు గంగమ్మ ఒడికి..
- హుస్సేన్‌సాగర్‌లో లక్ష విగ్రహాలు నిమజ్జనం
- 45 వేల మంది పోలీసులు బందోబస్తు. గస్తీ
- సంతోషంతో సిబ్బందితో డ్యాన్స్ చేసిన సీపీ
- సహకరించిన అందరికీ నా ధన్యవాదాలు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్



భాగ్యనగరంలో వినాయక మహా నిమ జ్జనోత్సవం ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం ఉదయం నుంచి నిర్విఘ్నంగా సాగిన ఈ క్రతువులో 2 లక్షలకు పైగా ప్రతిమలు గంగమ్మ ఒడికి చేరాయి. 45 వేల మంది పోలీసులు, 141 కేంద్రాలు, 275 క్రేన్లతో పోలీసు, జీహెచ్ఎంసీ సహా ఇతర శాఖల అధికారుల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతంగా పూర్తిచేశారు.దేశంలోనే ప్రత్యేక స్థానం ఉన్న భాగ్యనగరం గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగిసింది. శివారు బాలాపూర్ నుంచి నగర నడిబొడ్డున హుస్సేన్ సాగర్ వరకు భక్తుల ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. జీహెచ్ఎంసీ లెక్కల ప్రకారం రెండు రోజుల్లో 2 లక్షలకు పైగా విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరాయి. హుస్సేన్‌సాగర్ వద్దనే లక్ష విగ్రహాలు, మిగిలిన 140 కేంద్రాల్లో మరో లక్ష విగ్రహాలు నిమజ్జనమైనట్లు అధికారులు అంచనా వేశారు. మహా నిమజ్జనానికి నాలుగు కమిషనరేట్ల పరిధిలో 45 వేల మంది పోలీసులు బందోబస్తు విధులు మిగతా 2లో..

### నాగాలాండ్‌లో దారుణ ఘటన

**19 మంది ప్రాణాలు తీసిన కల్తీ మద్యం**

కల్తీ మద్యం తాగి 19 మంది మృతి చెందిన ఘటన నాగాలాండ్‌లోని మోకోక్‌చుంగ్, టుయెన్‌సాంగ్ జిల్లాల్లో వెలుగు చూసింది. రెండ్రోజు వ్యవధిలో కల్తీ మద్యం తాగడం కారణంగా మోకోక్‌చుంగ్ జిల్లాలో 8 మంది, టుయెన్‌సాంగ్ జిల్లాలో 11 మంది ప్రాణాలు కోల్పోయినట్టు పోలీసులు తెలిపారు. ఈ మరణాలకు కారణమైన కల్తీ మద్యం అసలు మూలాలు తెలుసుకునేందుకు

మిగతా 2లో..

## గోదావరిలో పెరుగుతున్న వరద

- భయాందోళన చెందుతున్న రైతన్నలు
- 20 అడుగుల మేర ప్రవహిస్తున్న వరద
- పొంగి పోరులుతున్న వాగులు, వంకలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం
- వరదలో చిక్కుకున్న 185 మంది కూలీలు



ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కాస్త ఆలస్యంగా వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలోనే తక్కువ మోతాదులో వర్షాలు నమోదయ్యాయి. దీంతో రైతుల్లో అయోమయం నెలకొంది. పంట భూములు ఎండిపోడవంతో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. తర్వాతా కురిసిన వర్షాలతో కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ప్రారంభంలో సకాలంలో వర్షాలు కురవక అల్పవర్షపాతానికి అనుగుణంగా పంటలు సిద్ధం చేసుకున్నారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మళ్లీ అయోమయంలో పడ్డారు. గోదావరి నదిలో ఇప్పుడు వరద పోటెత్తితే నష్టపోతామనే భయం మిగతా 12లో..

### 13 కొత్త బస్టాండ్లు ఏర్పాటు

**ఆధునిక సదుపాయాలతో రూపకల్పన**

తెలంగాణలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీజీఎస్ఆర్టీసీ కీలక చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా 13 ప్రాంతాల్లో ఆధునిక సదుపాయాలతో నూతన బస్టాండ్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు, వాణిజ్య కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. బస్టాండ్లలో షాపులు, బిజినెస్ కాంప్లెక్స్‌లు, ఫుడ్ కోర్టులు, వినోద కేంద్రాలకు స్థలం కేటాయించనుంది. ఇప్పటికే నాలుగు ప్రాంతాల్లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నాగర్‌కర్నూల్, రేగొండ, హుజూర్‌నగర్, కోదాడ, కొడంగల్, కోస్గి, మద్దూరు, కేసముద్రం, హుస్నాబాద్, ములుగు, మధిర, నల్గొండ, కొత్తగూడెంలో ఈ బస్టాండ్లను నిర్మించనున్నారు. ప్రయాణికుల కోసం వెయిటింగ్ హాళ్లు, ఇతర ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రయాణ సమయాల్లో వేచి ఉండే వారికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతోపాటు, ఆహారం, షాపింగ్ వంటి అవసరాలు ఒకే చోట అందుబాటులోకి తీసుకురావాలన్నది సంస్థ లక్ష్యంగా కనిపిస్తోంది. మిగతా 12లో..

## పూరి గుడిసె లేకుండా ప్రతి కుటుంబానికి
# పక్కా ఇల్లు

- రెండో విడతలో పూరి గుడిసె నివాసితులకే ప్రాధాన్యం
- వచ్చే దసరా పండగ నాటికి 2,18,000 ఇళ్ల నిర్మాణాలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన




తెలంగాణలో పూరి గుడిసె లేకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో పూరి గుడిసెల్లో నివసిస్తున్న అత్యంత నిరుపేద కుటుంబాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జనగామ జిల్లా కేంద్రంలో పర్యటించిన మంత్రి పొంగులేటి.. పట్టణంలోని వీవర్స్ కాలనీ 12వ వార్డులో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల ఇళ్లలో గృహ ప్రవేశాలు నిర్వహించి నూతన వస్త్రాలను అందజేశారు. మిగతా 12లో..

## శత్రుత్వ చర్యలను పూర్తిగా నిలిపివేయాలి

- ఇరాన్ ఆస్తులు, నిధులను విడుదలచేయాలి
- ఇరాన్‌పై నేవీ చర్యలు నిలిపివేయాలి
- ఇరాన్ కాల్పుల విరమణ ప్రతిపాదన
- అమెరికాకు ఇరాన్ ‘కోడ్ 100’ అల్టిమేటం
- యుద్ధం ముగించడానికి 7 షరతులు!
- శాంతి చర్చలకు ట్రంప్ నిరాకరణ
- నవంబర్ తర్వాత మళ్లీ దాడులు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

- హర్మూజ్ జలసంధి కాదు.. ‘ట్రంప్ స్ట్రెయిట్’
- ‘ట్రంప్ స్ట్రెయిట్’గా మ్యాప్‌ను ట్రంప్ పోస్టు

అమెరికాతో యుద్ధం ముగించేందుకు ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. యుద్ధాన్ని ముగించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ‘కోడ్ 100’ అల్టిమేటం జారీ చేసింది. అలాగే చర్చలు తిరిగి ప్రారంభించేందుకు 7 షరతులను విధించింది. ఖతార్ మధ్యవర్తుల ద్వారా వాషింగ్టన్‌కు తమ షరతులు తెలిపామని ఇరాన్ స్పష్టం చేసింది. యూఎస్ తమ షరతులను అంగీకరించకపోతే యుద్ధానికి తాము సిద్ధంగా ఉన్నామని టెహ్రాన్ తేల్చిచెప్పింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ మాట్లాడుతూ షరతుల విషయాన్ని వెల్లడించారు. “మేము ఖతార్‌తో మిగతా 12లో..



# సంపాదకీయం

## ఊహించని కలయిక!!

నిత్యం కత్తులు దూసుకునే ఇరువురు కలుస్తారని ఎవ్వరూ ఊహించి ఉండరు. ఆ ఆశ్చర్యకరమైన కలయిక అందరిని విస్తుగొలిపేలా చేసింది. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా అనూహ్యంగా అమెరికా పర్యటనకు వచ్చారు చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్. అగ్రరాజ్యం తమదంటే తమదని గొప్పలు చెప్పుకుంటూ జబ్బలు చరుచుకునే అమెరికా-చైనా దేశాల అధ్యక్షుల అపూర్వ కలయిక అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఎప్పుడూ బద్ధశత్రువుల్లా కనిపించే అమెరికా- చైనా మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ అమెరికా పర్యటనకు వెళ్లగా అక్కడ జిన్‌పింగ్- పెంగ్ లియువాన్ దంపతులకు రెడ్‌కార్పెట్ స్వాగతం లభించింది. యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్, ఆయన సతీమణి మెలానియా ట్రంప్ స్వయంగా వెళ్లి జిన్‌పింగ్ దంపతులను స్వాగతించడం విశేషం. అయితే జిన్‌పింగ్‌కు అమెరికాలో ఘనస్వాగతం పలుకుతున్న సమయంలోనే, చైనా- ఇరాన్ సంబంధాలపై సంచలన వివరాలు వెలుగులోకి వచ్చాయి. అవును అమెరికాతో ఇరాన్ యుద్ధం జరుగుతున్న సమయంలోనే చైనా నుంచి రహస్యంగా ఇరాన్ రక్షణ సంస్థలకు సాయం అందిందని ది వాల్ స్ట్రీట్ జర్నల్ ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్ వెల్లడించింది. ముఖ్యంగా డ్రోన్లు, క్షిపణుల తయారీకి ఉపయోగపడే డ్యూయెల్ యూజ్ పరికరాలు చేరినట్లు పేర్కొంది. జూన్ నెలలో అమెరికా- ఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ కుదిరిన రోజే చైనా కార్గో విమానం టెహ్రాన్ చేరుకుంది. అందులో ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన సంస్థలకు వెళ్లాల్సిన ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఇందులో కొన్ని డ్రోన్ వ్యవస్థలు, క్షిపణుల నావిగేషన్‌కు ఉపయోగపడే భాగాలుగా విశ్లేషకులు గుర్తించారు. అయితే ఇది ఒక్కసారిగా జరిగిన సప్లై కాదని డబ్ల్యూఎస్‌జే వెల్లడించింది. 2026 జూన్ వరకు చైనా నుంచి ఇరాన్ డిఫెన్స్ సంస్థలకు సుమారు 1300 డ్యూయెల్ యూజ్ షిప్‌మెంట్లు వెళ్లినట్లు ట్రేడ్ డేటా సూచిస్తోంది. కాల్పుల విరమణ తర్వాత 2 రోజుల్లోనే మరో డజనుకుపైగా సరుకులు ఇరాన్ చేరగా, వాటి విలువ సుమారు 6 మిలియన్ డాలర్లకుపైగా ఉన్నట్లు నివేదిక చెబుతోంది. ఇక చైనా నుంచి ఇరాన్‌కు అందిన పరికరాల్లో జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలు, ఎలక్ట్రిక్ మోటార్లు, విమాన ఇంజిన్‌కు సంబంధించిన భాగాలు ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ పరిణామాల నడుమ జిన్‌పింగ్ సెప్టెంబర్ 23న అమెరికా చేరుకున్నారు. ట్రంప్ స్వయంగా జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు వెళ్లి షీ కి స్వాగతం పలికారు. ఇక 3 రోజుల జిన్‌పింగ్ అధికారిక పర్యటన షెడ్యూల్లో వైట్‌హౌస్ మీటింగ్స్, అధికారిక స్వాగత కార్యక్రమం, స్టేట్ డిన్నర్ వంటివి ఉన్నాయి. గత 6 నెలల వ్యవధిలో ట్రంప్- షి మధ్య ఇది రెండో శిఖరాగ్ర సమావేశం. జిన్‌పింగ్‌ను స్వాగతించిన తర్వాత ట్రంప్ ఆయనను ఉద్దేశిస్తూ- 'స్ట్రాంగ్, వైబ్రేంట్ అండ్ ఫిట్' అంటూ ప్రశంసించారు. ఇక గురువారం సాయంత్రం ట్రంప్, మెలానియా ట్రంప్ దంపతులు- జిన్‌పింగ్, లియువాన్ కోసం వైట్‌హౌస్ ఈస్ట్ రూంలో స్టేట్ డిన్నర్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ మరో విశేషం ఏంటంటే, 1972లో నాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, చైనా ప్రధాని జో ఎన్‌లై భేటీలో అందించిన 'ష్రామ్స్‌బర్గ్ బ్లాంక్ డి నోయిర్' వైన్‌ను ఇప్పుడు కూడా అందించనున్నారు. వైట్‌హౌస్‌లో జిన్‌పింగ్ దంపతుల్ని స్వాగతిస్తూ ట్రంప్ సంతోషం వ్యక్తం చేశారు. మే నెలలో బీజింగ్‌లో తమ పర్యటన సందర్భంగా జిన్‌పింగ్ ఇచ్చిన ఆతిథ్యాన్ని గుర్తు చేసుకున్నారు. అమెరికా అధ్యక్షుడిగా తాను మొదటిసారిగా ఎన్నికైన 2016 నుంచి జిన్‌పింగ్‌తో తనకు మంచి సంబంధాలే ఉన్నాయని ట్రంప్ అన్నారు. రెండు దేశాల పరస్పర ప్రయోజనాలు, గౌరవం ఆధారంగా తమ మధ్య మంచి సంబంధం ఏర్పడిందని అన్నారు. అమెరికాకు రెండోసారి అధికారిక పర్యటన నిమిత్తం వచ్చిన తొలి చైనా నేతగా ఆయన నిలుస్తున్నారని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకల సమయంలో షి పర్యటన జరగడం ప్రత్యేకమైన సందర్భమని అన్నారు. మరోవైపు వైట్‌హౌస్‌లో మాట్లాడిన జిన్‌పింగ్, చైనా- అమెరికా పరిస్థితులు, భావజాలాలు వేర్వేరుగా అనిపించినా, నిరంతరం పారదర్శక చర్చల ద్వారా పరస్పరం అర్థం చేసుకోవచ్చన్నారు. అభిప్రాయ భేదాలను పక్కనబెట్టి నమ్మకాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. చైనా తన తలుపుల్ని ఎల్లప్పుడూ తెరిచే ఉంచుతుందని, అమెరికన్ కంపెనీల నుంచి పెట్టుబడుల్ని ఆహ్వానిస్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా అమెరికాలో కూడా చైనా కంపెనీలకు సరైన ప్రాధాన్యం, ప్రాతినిధ్యం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. 'ప్రెసిడెంట్ ట్రంప్, నేనూ ఎప్పుడూ ఒకరినొకరు గౌరవించుకుంటూనే వచ్చాం. అమెరికా- చైనా ప్రయోజనాలు ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయి. మన ఇరు దేశాల సహకారం ప్రపంచంలోని ప్రతి సమస్యను తీర్చలేకపోవచ్చు కానీ మన సహకారం లేకుండా ప్రపంచంలోని ఎన్నో సమస్యల్ని పరిష్కరించడం సాధ్యం కాదు' అని అన్నారు. కాగా కృత్రిమ మేధ రంగంలో చైనా, అమెరికా అగ్రగామి దేశాలని జిన్ పింగ్ తెలిపారు. ఏఐ సాంకేతికతను మంచికోసం అభివృద్ధి చేయడమనేది ఎల్లప్పుడూ మనుషుల నియంత్రణలో ఉంటూ, ప్రజల శ్రేయస్సుకు ఉపయోగపడేలా చూడాల్సిన బాధ్యత ఇరుదేశాలపై ఉందన్నారు. అమెరికా, చైనా దేశాల మధ్య ఎలాంటి ఘర్షణ ఉండకూడదని, రెండుదేశాలు శాంతియుతంగా సహజీవనం చేయాలని ఆయన ఆకాంక్షించారు. అగ్రరాజ్యాలైన చైనా, అమెరికా దేశాలు పరస్పరం సహకరించుకుంటేనే లబ్ధి పొందుతాయన్నారు. ఘర్షణ పడితే రెండుదేశాలూ తీవ్రంగా నష్టపోతాయని హెచ్చరించారు. అమెరికా, చైనాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, అది ఎల్లప్పుడూ పరిమితులకు లోబడే ఉండాలని జిన్‌పింగ్ స్పష్టం చేశారు. చైనా-అమెరికా మధ్య సహకారం ప్రపంచంలోని ప్రతి సమస్యనూ పరిష్కరించలేకపోయినా రెండుదేశాల సహకారం లేకుండా ప్రపంచంలోని అనేక సమస్యలను పరిష్కరించటం చాలా కష్టమన్నారు. పెట్టుబడులు పెట్టడానికి, వ్యాపారాలు చేయటానికి వచ్చే అమెరికన్ కంపెనీలకు చైనా స్వాగతం పలుకుతోందన్నారు. అదే సమయంలో తమ కంపెనీలకూ అమెరికాలో న్యాయం జరుగుతుందని జిన్ పింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా ఈ పర్యటన సందర్భంగా ఉభయదేశాలు ఏమి సాధించాయన్నది అటుంచితే, డోనాల్డ్ ట్రంప్ చూపిన ఆత్మీయత, ప్రదర్శించిన ఆ గౌరవం జిన్‌పింగ్‌ను కచ్చితంగా ఆశ్చర్యపరిచివుంటాయి. తనకు గిట్టని విదేశీ అతిథులతో కఠినంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించే ట్రంప్‌లో ఇంత మార్పేమిటంటూ మీడియా చానెళ్లు ఆశ్చర్యపోతున్నాయి. చైనా అధ్యక్షుడికి అమెరికాలో దక్కిన ఈ మహాగౌరవాన్ని కళ్లారా చూస్తున్న రష్యా పుతిన్ కుళ్ళుకున్నారంటూ సోషల్ మీడియా జోకులు వేస్తోంది. ఈ పర్యటనను ఎంతో ఆసక్తిగా గమనిస్తున్న ప్రపంచవాసులంతా ట్రంప్ ఎంతో పద్ధతిగా, బుద్ధిగా వ్యవహరించడం చూసి తెగ ఆశ్చర్యపోయారు.

నాలుగునెలల క్రితమే ట్రంప్ బీజింగ్ వెళ్ళివచ్చారు కనుక, ఇంతవెంటనే జిన్‌పింగ్ అమెరికాలో కాలూనడం విశేషమే. ఉభయదేశాల మధ్య సత్సంబంధాలకంటే, ప్రపంచంలో రెండు శక్తిమంతమైన దేశాల మధ్య వైషమ్యాలు మరింత పెచ్చరిల్లకుండా చూడటానికి ఈ రాకపోకలు ఉపకరిస్తాయన్నది విశ్లేషకుల అశాభావం. ఇదే ఏడాది ట్రంప్‌ను మరోమారు కలుసుకోవాలని తాను కోరుకుంటున్నానంటూ నవంబరులో చైనాలో జరగబోతున్న ఆసియా--పసిఫిక్ ఆర్థికసహకార సదస్సుకు ట్రంప్, మెలానియాలను జిన్‌పింగ్ ఆహ్వానించడం, తప్పవస్తాం, మరింత మాట్లాడుకుందామని ట్రంప్ అనడం బాగుంది. డెమోక్రాట్లను కమ్యూనిస్టులుగా చిత్రీకరిస్తూ ఇష్టంవచ్చినట్టు విమర్శలు చేసే ట్రంప్ ఈ పర్యటనలో జిన్‌పింగ్‌ను ఆకాశానికి ఎత్తేయడం చూడముచ్చటగా ఉంది. అమలులో ఉన్న సంప్రదాయానికి భిన్నంగా ట్రంప్ దంపతులు స్వయంగా విమానాశ్రయానికి వెళ్ళి వందడుగుల ఎర్రతివాచీ పరిచి మరీ జిన్‌పింగ్ దంపతులను స్వాగతించడం, కిందన సైనిక వందనాలు, పైన స్టెల్త్‌బాంబర్ల విన్యాసాలతో ఆ కార్యక్రమం ఘనంగా జరగడం చైనా మీడియాను ఆశ్చర్యపరిచింది. ఇది బలప్రదర్శనా, గౌరవ సంకేతమా అని జిన్‌పింగ్ అనుమానించారో లేదో తెలియదు కానీ, నెత్తిన ఆ విమానం మోతలకు ట్రంప్ మొఖకవళికల్లో వచ్చిన మార్పు మాత్రం అమెరికా మీడియాకు బాగా చిక్కింది. తేనీటి విందులు, అమెరికా సర్వవ్యవస్థల అధిపతులు, టెక్నాలజీ రంగానికి చెందిన ప్రముఖులతో కలిపి ఏకంగా ఓ నూటయాభైమంది హాజరైన ఆ అద్భుతమైన డిన్నర్, జిన్‌పింగ్ దంపతులు వైట్‌హౌస్ అంతా కలయదిరగడం, మాజీ అధ్యక్షుల చిత్రాలు అలంకరించిన గ్యాలరీ గోడను చూపుతూ ట్రంప్ ఏదో చెప్పడం వంటివి అమెరికా మీడియాను కచ్చితంగా ఆశ్చర్యపరిచివుంటాయి. ఇక, ట్రంప్ పొగడ్తలకు అడ్డేలేదు. అందుకే కాబోలు, తమకు తెలిసిన ట్రంప్‌లో కనిపించిన ఈ మార్పును అది అసాధారణ విధేయత అంటోంది. వైట్‌హౌస్‌నుండి మూడు వార్తాసంస్థలను గెంటేసిన అమెరికా అధ్యక్షుడి నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేసి, ఆ సంస్థలకు తిరిగి తక్షణ ప్రవేశం కల్పిస్తూ ఫెడరల్ జడ్జి ఉత్తర్వులు ఇవ్వడం కూడా ఇదే సమయంలో జరిగింది కనుక, పత్రికాస్వేచ్ఛలో చిట్టచివర ఉన్నందంటూ విమర్శలకు గురవుతున్న చైనా అధ్యక్షుడి దృష్టికి ఈ పరిణామం కూడా కచ్చితంగా వచ్చేవుంటుంది. మరి ఈ కలయిక శాశ్వత కలయికగా ఉండనుండా లేక అవసరాల దృష్ట్యా కలిసారా అనేది అంతుచిక్కని ప్రశ్న. ముమ్మందు జరిగే పరిణామలో ఏవిధంగా ఉండబోతున్నాయనేది ఎదురుచూడాల్సిందే.

## ఆదిలాబాద్ రిమ్స్ కు మహర్దశ..

మొదటిపేజీ తరువాయి..

లు మృతి చెందినట్లు కలెక్టర్ తెలిపారు. మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందన్నారు. చికిత్స అనంతరం ఆరోగ్యం మెరుగుపడిన 12 మంది చిన్నారులను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. డిశ్చార్జ్ అయిన చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల సమన్వయంతో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అవసరమైన ఫాలో-అప్ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిశ్చార్జ్ అయిన చిన్నారుల్లో ఏడుగురు మహారాష్ట్రకు చెందినవారని కలెక్టర్ పేర్కొన్నారు. వారి వివరాలను నాందేడ్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులకు అందించి, అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ చేపడుతున్నామని తెలిపారు. మిగిలిన ఐదుగురు చిన్నారులు ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారని, వారికి స్థానిక వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ద్వారా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వైద్య సలహాలు, సేవలు అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుతం ఎనిమిది మంది చిన్నారులు హైదరాబాద్‌లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన చికిత్స అందుతున్నట్లు పేర్కొన్నారు. మరో ఇద్దరు చిన్నారులు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్య బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. రిమ్స్ ఆసుపత్రిలో నవజాత శిశువులకు అందించే వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా 34 పడకల సామర్థ్యంతో ఎంఎన్ఐసీయూ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నవజాత శిశువులకు అవసరమైన ప్రత్యేక వైద్య సంరక్షణను అందించేందుకు ఈ విభాగాన్ని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ఎంఎన్ఐసీయూ విభాగంలో ఆక్సిజన్ సదుపాయంతో 11 పడకలు, ఆక్సిజన్ సదుపాయం లేని ఏడు పడకలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా స్టెప్-డౌన్ యూనిట్‌లో ఆక్సిజన్ సదుపాయంతో 12 పడకలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం రిమ్స్‌లో మొత్తం 30 పడకలతో నవజాత శిశు సంరక్షణ సేవలు అందుతున్నాయని, త్వరలో అదనంగా మరో నాలుగు పడకలను అందుబాటులోకి తీసుకువచ్చి మొత్తం సామర్థ్యాన్ని 34 పడకలకు పెంచుతామని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బాధిత చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అండగా ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నవజాత శిశువులకు మెరుగైన ఉచిత వైద్య సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, నవజాత శిశువుల సంరక్షణ సేవలను మరింత పటిష్ఠం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ రిమ్స్ కు మహర్దశ పట్టనుంది. ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించటానికి నిధులు మంజూరు చేయాలని గతంలో ఆసుపత్రి యాజమాన్యం పలుమార్లు అంచనాలు రూపొందించి నివేదించినా ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించలేదు. అయితే ఇటీవల ఎస్ ఎన్సీయూలోని ఏసీ విద్యుదాఘాతంతో పేలిపోయి నవ జాత శిశువులు పలువురు గాయాలపాలవ్వటంతో పాటు, వారిలో అయిదుగురు మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించింది. ఈ ఘటన అనంతరం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఇక్కడి పరిస్థితులను అంచనా వేసిన ఆయన మరమ్మతులు, మౌలిక వసతులు కల్పించటానికి రూ. 11.10 కోట్లను మంజూరు చేయించారు. మంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ తో అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేశారు. టీఎస్ఎంఐడీసీ, ఆర్అండ్ బీ, పురపాలక సంఘం అభియంతలతో అదనపు కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల కోసం అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు. కొంత మేర నిధులు విడుదల కావటంతో రిమ్స్ మెరుగైన వైద్య సేవలు అందటానికి వీలు కలిగినట్లయింది. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు (ఆర్ఎహెచ్ టీ) నుంచి రివాల్వింగ్ ఫండ్ గా ప్రభుత్వం రూ.11.10 కోట్లు విడుదల చేసింది. నవజాత శిశువుల ఎంఎన్సీయూ అభివృద్ధి, పునరుద్ధరణకు రూ 1కోటి, రిమ్స్ ఆసుపత్రి భవనానికి రంగులు వేయటానికి రూ. 1కోటి, ఆసుపత్రి ఆవరణలో సిమెంటు రహదారుల నిర్మాణానికి, వెనుక వైపున దెబ్బతిన్న ప్రహరీ మరమ్మతులకు రూ. 1.60 కోట్లు, మరుగుదొడ్ల నిర్వహణ, మరమ్మతులకు రూ. 5 కోట్లు, ఆక్సిజన్ పైపులైన్ వ్యవస్థ అత్యవసరంగా మరమ్మతులు చేయటానికి రూ.1.5 కోట్లు, విద్యుత్తు మరమ్మతులకు రూ.1కోటిని కేటాయించి మంజూరు చేశారు.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ..

మొదటిపేజీ తరువాయి..

జాతీయ సాంకేతిక సంస్థల సూచనల మేరకే పునరుద్ధరణ పనులు చేపడతాం.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భద్రతను పటిష్ఠం చేస్తాం. వాటి సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తాం.. ఎన్‌డీఎస్‌ఏ, నిపుణుల కమిటీ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాం" అని ఉత్తమ్ కుమార్ తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వ్యక్తం చేసిన అభ్యంతరాలు.. వివిధ రంగాల నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకుని డిజైన్లను రూపొందించినట్లు మంత్రి వివరించారు. టెక్నికల్ అనుమతులు లభించిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి, పనులు చేపడతామని, నవంబరు మధ్య నాటికి మొదలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. తాత్కాలిక మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వకుండా.. భవిష్యత్‌లోనూ మూడు బ్యారేజీల భద్రతకు భరోసా కల్పించేలా శాశ్వత పరిష్కారాలను అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. గ్రౌటింగ్ ద్వారా మూడు బ్యారేజీల పునాదులను మరింత బలోపేతం చేయడంతో పాటు స్టిల్లింగ్ బేసిన్లను పొడిగింపు, అవసరమైన చోట కొత్త కటాఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలకమైన పనులు చేపట్టనున్నట్లు వివరించారు. అంతేకాదు, పునరుద్ధరణ పనులను నిపుణుల పర్యవేక్షణలోనే నిర్వహిస్తామని, నాణ్యత, సాంకేతిక ప్రమాణాలు, బ్యారేజీల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని తేల్చిచెప్పారు. అవసరమైన అన్ని సాంకేతిక పరీక్షలు, పరిశీలనలు పూర్తిచేసి సంబంధిత అనుమతులు వచ్చిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా బ్యారేజీల నిర్వహణ, నీటి నిల్వ విషయాల్లో భద్రతా అనుమతులు వచ్చిన తర్వాతే నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి చెప్పారు.

## మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యమంత్రిగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించడం తనకు గర్వకారణమని చెప్పారు. మారుమూల గ్రామం నుంచి ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ వరకు చదువుకున్న మన్మోహన్ సింగ్.. తన విజ్ఞానాన్ని దేశానికే అంకితం చేశారని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా తాను చేపట్టిన అన్ని పదవులకు ఆయన వన్నె తెచ్చారని ప్రశంసించారు. 1991లో నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సరళీకృత విధానాలు తీసుకొచ్చి దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించారని గుర్తుచేశారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలు తెచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన సంస్థలు సేవలు అందిస్తున్న ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన విగ్రహం పెట్టడం ఎంతో సముచితమని పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసి స్వాతంత్ర్యం అందించిన ఘనత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కితే.. దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత సోనియా గాంధీ, నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## నిర్ణయాలన్నీ ఏకగ్రీవమే..

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేసింది. దేశవ్యాప్తంగా చేపట్టిన సర్ కు సంబంధించిన అన్ని ఉత్తర్వులు ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ఏకగ్రీవ ఆమోదంతోనే జారీ అయ్యాయని ఈసీ స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు సంధు, జోషి కేబినెట్ సెక్రటరీకి పంపిన లేఖలు పోల్ ప్యానెల్ లేదా ఐటీ విభాగానికి సంబంధించిన విధానపరమైన నిర్ణయం కాదని ఎన్నికల సంఘం వివరించింది. ఆ లేఖలు కేవలం డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న ఒక అధికారి పనితీరు, విధుల కేటాయింపునకు సంబంధించినవని క్లారిటీ ఇచ్చింది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ నిర్వహించడానికి 2025 జూన్ 24న జారీ చేసిన ఉత్తర్వులకు కమిషన్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని ఈసీ పేర్కొంది. బిహార్‌లో ప్రారంభమైన ఈ ప్రక్రియను బంగాల్‌తో పాటు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు విస్తరించినట్లు తెలిపింది. ఈ సర్ ఉత్తర్వులను 2026, మే 27న సుప్రీం కోర్టు సమర్థించిందని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలానే 2025 అక్టోబర్ 27న 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు, 2026 మే 14న మరో 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు షెడ్యూల్ జారీ చేసినప్పటికీ అవన్నీ కూడా ఈసీ ఏకగ్రీవ ఆమోదంతోనే జరిగాయని తెలిపింది. మూడో దశలో మిగిలిన 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తుది ఓటర్ల జాబితా వచ్చాకే మొత్తం ఓటర్ల సంఖ్యపై స్పష్టత వస్తుందని ఈసీ వెల్లడించింది. 'సర్' లోని ఓటరు వివరాల్లో అన్‌మ్యాప్డ్ లేదా ఇతర వ్యత్యాసాలు ఉన్నాయని నోటీసులు అందుకున్న ప్రతి వ్యక్తి కూడా తప్పనిసరిగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వద్ద వ్యక్తిగత విచారణకు హాజరుకావాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

## జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్


మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30న ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు భేటీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశాలు, సర్ ప్రకియపై తమ తదుపరి కార్యాచరణ, సీఈసీని తొలగించాలన్న డిమాండ్‌పై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాల్ని ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. ఇక దానికి ముందుగానే సెప్టెంబర్ 29న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై తమ భవిష్యత్ వ్యూహాన్ని ఖరారు చేయనుంది. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే ఈ అంశంపై పరస్పరం సంప్రదింపులు జరుపుతున్నాయి. ఇప్పటికే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశాల్ని పరిశీలిస్తున్నాయి. దీనిపై చర్చలు జరుపుతూ, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటుండగా 1-2 వారాల్లో పార్లమెంట్ ఉభయ సభల్లో (రాజ్యసభ, లోక్‌సభలో) ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అంతకుముందు ఈ ఏడాదిలోనే రెండు సార్లు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించేందుకు ప్రతిపక్షాలు ఇలాంటి నోటీసుల్ని ప్రవేశపెట్టగా అప్పుడు తిరస్కరణకు గురయ్యాయి. ఇప్పుడు మూడో ప్రయత్నంగా మరోసారి అదే చేయాలని చూస్తున్నాయి. మరోవైపు ఎన్నికల సంఘంలో కమిషనర్ల మధ్య అంతర్గత విభేదాలపై జాతీయ మీడియా కథనాల నేపథ్యంలో ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తూనే ఉన్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలని కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. రానున్న 1-2 వారాల్లో పార్లమెంటులో అభిశంసన తీర్మానం నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 30న ఇండి కూటమి నేతలు కూడా సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం..

మొదటిపేజీ తరువాయి..

నిర్వర్తించారు. హైదరాబాద్ నుంచి 30 వేలు, సైబరాబాద్ నుంచి 10 వేలు, మల్కాజ్‌గిరి కమిషనరేట్ నుంచి 5 వేల మంది పోలీసులను మోహరించారు. హుస్సేన్‌సాగర్ పరిసరాల్లోనే వెయ్యి మంది పోలీసులు విధుల్లో ఉన్నారు. 20 వేల సీసీ కెమెరాలు, ఏఐ డ్రోన్లు, బాడీ వోర్న్ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ నుంచి డేగ కళ్లతో పర్యవేక్షించారు. పాతబస్తీ వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో 6 ర్యాపిడ్ యాక్షన్ కంపెనీల బలగాలను మోహరించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా 20 వేల సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానించి శోభాయాత్ర మార్గాలను అనుక్షణం పర్యవేక్షించారు. 5 వేల బాడీ వోర్న్ కెమెరాలు, ఏఐ ఆధారిత డ్రోన్ల ద్వారా ఫేషియల్



రికగ్నిషన్‌తో అనుమానాస్పద వ్యక్తులు కనిపించగానే కంట్రోల్ రూంను అలర్ట్ చేశారు. డీజీపీ సీవీ ఆనంద్, కమిషనర్లు సజ్జనర్, సుమతి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ కోసం 1200 మంది సిబ్బంది విధులు నిర్వహించారు. భక్తుల భద్రత కోసం 234 మంది గజ ఈతగాళ్లు, 51 విపత్తు స్పందన బృందాలు (డీఆర్ఎఫ్) మూడు షిఫ్టుల్లో పనిచేశాయి. 6 సబ్ స్టేషన్ల నుంచి 19 ప్రత్యేక ఫీడర్ల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేశారు. ఇలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా నిమజ్జన క్రతువును విజయవంతంగా పూర్తిచేశారు.

కాగా గణేశ్ నిమజ్జనాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు సాఫీగా పూర్తి కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ సహా.. పోలీస్ యంత్రాంగం మత్తుత్తం అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ.. ప్రక్రియ మొత్తం నిఘా కళ్లతో పర్యవేక్షించింది. నిమజ్జనానికి సహకరించిన సిబ్బంది, భక్తులకు.. ధన్యవాదాలు తెలిపిన సజ్జనార్.. తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసులతో కలిసి డ్యాన్స్ చేసి అలరించారు. ఈ ఏడాది ఖైరతాబాద్ బడా గణేశుడిని 30 లక్షల మంది.. బాలపూర్ గణపతిని 15 లక్షల మందికిపైగా భక్తులు దర్శించుకున్నట్లు.. సీపీ తెలిపారు. ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా నిమజ్జనాలను వీక్షించినట్లు పేర్కొన్నారు. నిమజ్జనాలు ప్రశాంతంగా ముగియడంతో ట్రాఫిక్ ఆంక్షలు ఎత్తి వేశారు. ట్యాంక్‌బండ్, లిబర్టీ, అసెంబ్లీ వైపు రాకపోకలను పునరుద్ధరించారు. అయితే ఉదయం మాత్రం హైదరాబాద్ వాసులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రి నుంచి జరుగుతున్నా ఇంకా వందలాది విగ్రహాలు నిమజ్జానికి వేచి ఉండటంతో ట్యాంక్‌బండ్ వద్ద ట్రాఫిక్ నిలిచిపోయింది. నిమజ్జనం వాహనాల కోసం పోలీసులు ట్యాంక్‌బండ్ చుట్టూ సాధారణ వాహనాలను అనుమతించలేదు.

## టీనేజర్లలో డ్రగ్స్ ముప్పు పొంచివుంది

మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కొంటున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పట్నాలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. డ్రగ్స్ ఉచ్చులో చిక్కుకున్న పిల్లలను కేవలం రికార్డుల్లో గణాంకల్లా చూడకూడదన్నారు. వారిని ఆ మార్గంలోకి నెట్టిన విభిన్న పరిస్థితులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి తమ బాల్యాన్ని తిరిగిచ్చే పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆగస్టులో ప్రముఖ జర్నల్ 'లాన్సెట్ రీజినల్ హెల్త్- సౌత్‌ఈస్ట్ ఆసియా' ప్రచురించిన ఒక అధ్యయనాన్ని సీజేఐ ప్రస్తావించారు. దేశంలోని ప్రతి ఐదుగురు టీనేజర్లలో ఒకరి కంటే ఎక్కువ మంది మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఉందని ఆ అధ్యయనం అంచనా వేసిందనట్లు చెప్పారు. ఈ సమస్య టీనేజర్ల వర్గానికి మాత్రమే పరిమితమైనది కాదన్నారు. యువత అవసరాలను గుర్తించి దీన్ని నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. డ్రగ్స్ బారిన పడిన పిల్లల గురించి గణాంకాలు చెప్పడం ఎంత ముఖ్యమో, వారి బాధలను అర్థం చేసుకోవడం కూడా అంతే ముఖ్యమని సీజేఐ సూచించారు. ఒకరు బాధితుడు కావడానికి రకరకాల కారణాలు ఉంటాయని చెప్పారు. చెడు స్నేహాలు, ఇంట్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం, ఆశ్రయం లేకపోవడం, వేధింపులు లేదా డ్రగ్స్ ఉండే వాతావరణంలో పెరగడం వంటి రకరకాల కారణాల వల్ల చదువుకు దూరమై పిల్లలు ఈ చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని చెప్పుకొచ్చారు. డ్రగ్స్ బారిన పడే మార్గాలు వేర్వేరుగా ఉన్నప్పుడు, వాటి పరిష్కారానికి అనుసరించే విధానాలు కూడా విభిన్నంగా ఉండాలని సీజేఐ సూచించారు. ఒక సమస్యతో తమ ముందుకు వచ్చిన పిల్లలను ఆ కోణంలోనే చూడకూడదన్నారు. పిల్లల రక్షణ కేవలం రెస్క్యూ చేయడంతోనే ఆగిపోకూడదన్నారు. చికిత్స, డిశ్చార్జ్ తర్వాత సుస్థిరమైన పునరావాస వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు. డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ, తమ స్వార్థం కోసం పిల్లల భవిష్యత్‌ను నాశనం చేస్తున్న నేరస్థుల పట్ల చట్టం అత్యంత కఠినంగా, సత్వరమే స్పందించాలని జస్టిస్ సూర్యకాంత్ తేల్చిచెప్పారు. అయితే, బాధితులైన పిల్లలను చూసే కోణం మారలన్నారు. వారి భద్రత, వైద్య చికిత్స, కౌన్సెలింగ్, పునరావాసం ప్రధానాంశాలుగా కావాలన్నారు. బాల్యాన్ని వారికి తిరిగి ఇవ్వడం అంటే గడియారాన్ని వెనక్కి తిప్పడం కాదన్నారు. మళ్లీ తమ బాల్యాన్ని, విద్యను, మంచి సంబంధాలను, ఆటపాటలను, భవిష్యత్తుపై నమ్మకాన్ని అనుభవించేలాంటి అనుకూల వాతావరణాన్ని కల్పించడమని సీజేఐ చెప్పారు. డ్రగ్స్ బారిన పడిన పిల్లలను గుర్తించి వారిని పూర్వ స్థితికి తీసుకొచ్చే విషయంలో అన్ని కోణాల్లో దృష్టిపెట్టాలని ఈ సందర్భంగా సీజేఐ చెప్పారు. తొలి దశలో గుర్తింపు అనేది చాలా కీలకమన్నారు. ఇది వీలైనంత త్వరగా ప్రారంభం కావాలన్నారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, వైద్యులు, కమ్యూనిటీ వర్కర్లు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను మొదటగా గమనించాలన్నారు. ఆ తర్వాత చికిత్స అంశమన్నారు. డీ-అడిక్షన్ అనేది కేవలం వైద్య చికిత్సతో ముగిసిపోదని సీజేఐ అన్నారు. దానికి మానసిక ఆరోగ్య సహాయం, సురక్షితమైన జీవన వాతావరణం, కుటుంబం, పిల్లలతో నిరంతర సంభాషణ అవసరమన్నారు. అలాగే, విద్య అనేది చాలా కీలకమమని సీజేఐ అన్నారు. ప్రమాదకర వాతావరణం నుంచి ఒక చిన్నారిని రక్షించినప్పటికీ, చదువుకు దూరం చేస్తే అది మరో ప్రమాదంలోకి నెట్టడమే అవుతుందన్నారు. పాఠశాలలే పిల్లలకు క్రమశిక్షణను, భవిష్యత్తుపై భరోసానిస్తాయని సీజేఐ సూచించారు. పునరావాసంలో కుటుంబం ఇచ్చే భరోసా చాలా కీలకమని సీజేఐ అభిప్రాయపడ్డారు. ఒకవేళ కుటుంబమే హింసకు, నిర్లక్ష్యానికి కేంద్రమైతే ఆ పిల్లలను అక్కడికే పంపడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. జువైనల్ జస్టిస్ బోర్డులు ఈ విషయంలో పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పునరావాసంలో అత్యంత సులభంగా నిర్లక్ష్యానికి గురవుతున్న దశ చికిత్స అనంతర సంరక్షణ అని జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వ్యసనాన్ని నేరం, ప్రజా ఆరోగ్య కోణంలోనే కాకుండా 'జాతీయ భద్రత' కోణంలో కూడా చూడాల్సిన అవసరం ఉందని బిహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్ పేర్కొన్నారు. దేశ రక్షణ అనేది సమాజ బలం, ధృఢత్వం మీద ఆధారపడి ఉంటుందన్నారు. డ్రగ్స్ నేరుగా ఆ సమాజపు పునాదులనే దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఒకానొక కాలంలో డ్రగ్స్ కారణంగా యువత శారీరకంగా బలహీనపడటాన్ని సైన్యంలో తాను సేవలు అందిస్తున్న సమయంలో స్వయంగా చూశానని, సైనిక సంప్రదాయం ఉన్న రాష్ట్రంలో అది ఎంతో బాధాకరమని అన్నారు. రెస్క్యూ, చికిత్సతోనే పని ముగిసిపోదని, ఆ పిల్లలను ఎలాంటి కళంకం లేకుండా గౌరవప్రదంగా తిరిగి సమాజంలోకి తీసుకురావాలన్నారు.

## నాగాలాండ్‌లో దారుణ ఘటన

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందానికి అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఐబుంగ్లాంగ్ చాంగ్ నాయకత్వం వహిస్తారని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వేసుప్ర కేజో పీటీఐకి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు కొన్ని ఆధారాలు లభించాయని.. కానీ పూర్తి ఆధారాలు లేకుండా వివరాలు వెల్లడించడం తొందరపాటు అవుతుందని తెలిపారు. మరణాలకు గల కారణాలను నిర్ధారించేందుకు మద్యం శాంపిల్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని.. రిపోర్ట్ వచ్చిన వెంటనే యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో జనాలకు పోలీసులు కొన్ని సూచనలు చేశారు. సర్టిఫైడ్ కాని, లేబుల్స్ లేని అక్రమంగా తరలించే మద్యాన్ని ఎవరూ పొరపాటున కూడా తాగవద్దని.. అటువంటి వాటి పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహించాలని సూచించారు. మద్యం సేవించిన తర్వాత ఎవరికైనా తల తిరగడం, దృష్టి మసకబారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య సంరక్షణ పొందాలని కూడా వారు కోరారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు



**నేరడిగొండ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మండలంలోని తేజాపూర్ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారుఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు జంగంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దొరల దౌర్జన్యాలు, అరాచకాలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు, నాయకులు నేరెల్లి శేఖర్, సిర్ర దశరథ్, మెట్‌పల్లి గంగయ్య, జె. రమేష్, నిమ్మల భూమన్న, సిర్ర గంగయ్య, జె. రాజు, సిర్ర సంతోష్, జై సర్వీస్ మర్రిపల్లి శ్రీనివాస్, సిర్ర అర్జున్, సాట్ల కృష్ణతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు





**మంచిర్యాలరూరల్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** హజీపూర్ మండలంలోని వేంపల్లిలోని మంచిర్యాల గార్డెన్ లో శ్రీహర్ష డిగ్రీ కళాశాల,మంచిర్యాల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్నేహపూర్వకంగా స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకుని పట్టుదలతో చదవాలని సూచించారు.లక్ష్యంతో విద్యను అభ్యసించినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుని స్థిరపడగలరని పేర్కొన్నారు.విద్యతోపాటు విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్,పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌ను పెంపొందించేందుకు కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈఅవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పోటు మనోహర్ రెడ్డి, తనుగుల శ్రావణ్, ప్రిన్సిపాల్ అనిత ఠాగూర్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అల్లం వారి కుంటను పరిరక్షించాలంటూ రైతుల రాస్తారోకో, వంటావార్పు





**జన్నారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రేండ్లగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 160,161 లో ఉన్న అల్లం వారి కుంట కబ్జాకు గురైందని, కుంటను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ గ్రామానికి చెందిన రైతులు శనివారం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.కుంటను పరిరక్షించాలని కోరుతూ గత వారం రోజులుగా రేండ్లగూడ గ్రామంలో రైతులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో శనివారం పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. రాస్తారోకో సందర్భంగా సమీపంలోనే వంటావార్పు నిర్వహించారు.తహశీల్దార్ అలసత్వం వల్లనే ఇదంతా జరిగిందని ఆరోపించారు. సుమారు గంటపాటు రాస్తారోకో కొనసాగడంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

సమాచారం అందుకున్న జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్, డిప్యూటీ తహసిల్దార్ మస్కూర్ అలీ, ఇరిగేషన్ శాఖ డి ఈ వెంకటేశం రాస్తారోకో వద్దకు చేరుకుని రైతులతో మాట్లాడారు. కుంట సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో రేండ్లగూడ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త సముద్రాల శంకర్, సీపీఐ మండల కార్యదర్శి దాసరి తిరుపతి,పాక్స్ చైర్మన్ అల్లం రవి, గ్రామ పెద్దలు అల్లం సురేష్, రవి,ఆకుల మధు,అల్లం సాంబయ్య,పెద్దయ్య, బాల్త సుధాకర్, సుభాష్,బెడద గోపాల్,పవన్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ అల్లం మల్లయ్యతో పాటు గ్రామానికి చెందిన రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**పాల్గొన్న జిల్లా ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) :** చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర, ఆమె పోరాట స్ఫూర్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. నాటి కాలంలో రజాకారులు, దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని పేర్కొన్నారు. వెట్టి చాకిరీ నిర్మూలనతో పాటు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐలమ్మ వంటి వీర వనితల చరిత్రను నేటి తరం తెలుసుకోవడంతో పాటు, వారి స్ఫూర్తిని సమాజంలో మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట గాథ, ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, ఈ డి ఎస్సి కార్పొరేషన్ శంకర్, కార్మిక శాఖ అధికారి రాజలింగు, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, రాష్ట్ర మానవ హక్కుల సంఘం వైస్ ప్రెసిడెంట్ అర్చన, కుల సంఘాల నాయకులు సుంకెట పోశెట్టి, గజ్జారాం, గంగాధర్, మస్కాపురం పోశెట్టి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ భారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి







**- రీ సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) :** పెండింగ్ భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పెండింగ్ భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రీ సర్వే ప్రక్రియ నిర్వహణ అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. మండలాల వారిగా పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులన్నీ పరిష్కరించాలన్నారు. అవసరమైన దరఖాస్తులను తమ స్థాయి నుంచి పై స్థాయికి పంపాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని వివరించారు. దరఖాస్తుల పరిష్కారం పారదర్శకంగా ఉండాలని వివరించారు. దరఖాస్తుల పరిష్కారంలో అవసరమైతే క్షేత్రస్థాయిలో అటవీ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సంయుక్తంగా సర్వేలు చేయాలని తెలిపారు.

గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్, ఆర్డీఓ తహసిల్దార్లందరూ రీ సర్వే ప్రక్రియను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలన్నారు. రోజూవారీగా తమ పరిధిలోని రీ సర్వే వివరాలను సమీక్షించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, అటవీ, రెవెన్యూ అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న చేపట్టనున్న నీటి సంరక్షణ పనులపై అవగాహన







**వి.బి.జి.ఆర్.ఏ.ఎం.జి.పై శిక్షణ, అవగాహన కార్యక్రమం**

**సారంగాపూర్, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి :** మండలంలోని రైతువేదికలో శనివారం వి.బి.జి.ఆర్.ఏ.ఎం.జి. కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ పనుల ప్రాధాన్యత, వాటి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 2, 2026న చేపట్టనున్న ప్రాధాన్యత పనుల ఎంపిక, కార్యాచరణ ప్రణాళిక తయారీపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, మండల స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారి సురేష్, ఎంపీఓ, ఎంఈఓ, ఏపీఓ, ఏపీఎం, ఏఈపీఆర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఈసీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు, ఐకేపీ సీసీలు, వీఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీడీ, డిప్యూటీ సీఈఓ నాగ వర్ధన్, ఏఆర్డీఓ ఐకేపీ, డీఆర్డీఏకు చెందిన చరణ్‌దాస్ తదితరులు పాల్గొని నీటి సంరక్షణ పనుల ప్రణాళికపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి, వాటికి ప్రాధాన్యతనిస్తూ అక్టోబర్ 2న చేపట్టే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడంపై దిశానిర్దేశం చేశారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు.

# విద్యార్థుల్లో పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించాలి







**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పోటీలు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) :** ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026ను పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలోని యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు శనివారం నిర్వహించారు. "డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యాటక రంగంలో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంతో చోటుచేసుకుంటున్న మార్పులు, నూతన అవకాశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, వారిలో సృజనాత్మకతను వెలికితీయడం పోటీల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా టూరిజం నోడల్ అధికారి శ్రీకాంత్ రెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు పర్యాటకం, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతపై ఆసక్తి పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. భవిష్యత్తులో పర్యాటక రంగ అభివృద్ధిలో యువత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యువ టూరిజం క్లబ్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా విద్యార్థులకు భోజనం వెంటనే అందించాలి

**- నీరటి రామ్ ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు**



**జన్నారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా విద్యార్థుల పట్ల వివక్షకు తావులేకుండా భోజనాన్ని వెంటనే సరఫరా చేయాలని "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్(చీూఖీ)" రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం రోజున మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విద్యార్థులకు టిఫిన్ మరియు మధ్యాహ్న భోజనం సరఫరా చేయడానికి ప్రారంభించిన సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా దాదాపుగా 50వేల మంది విద్యార్థులకు భోజనం సరఫరా చేసే అవకాశం ఉన్నప్పటికీ, మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఇప్పటివరకు ఈ సదుపాయం ఎందుకు ప్రారంభం కాలేదని ఆయన ప్రశ్నించారు, అంతేకాకుండా మంచిర్యాల జిల్లాకు చెందిన ఇతర ప్రాంతాలతో పాటు పక్క జిల్లాలైన పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు కూడా ఈ కిచెన్ ద్వారా టిఫిన్ మరియు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నారు. ప్రారంభమై దాదాపుగా నెల రోజులు కావొస్తున్నా జన్నారం మండల విద్యార్థులపై ఎందుకు ఈ వివక్ష అని ఆవేదన వ్యక్తంచేశారు, మరి ముఖ్యంగా పక్కనే ఉన్న దండపల్లి మండలం వరకు కూడా టిఫిన్స్ మరియు మధ్యాహ్నం భోజనాన్ని సరఫరా చేస్తూ పక్కనే ఉన్న జన్నారం మండలాన్ని మాత్రం విస్మరించడం సరైన పద్ధతి కాదని వెంటనే ఆలస్యం లేకుండా జన్నారం మండలంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా టిఫిన్ మరియు మధ్యాహ్న భోజనం సరఫరా ప్రారంభించేలా సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చదువుకునే విద్యార్థుల పట్ల వివక్షకు తావులేకుండా సమానమైన భోజనం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఈ విషయాన్ని అధికారులు విస్మరించి జన్నారం మండల విద్యార్థులకు అన్యాయం చేస్తే వారి పక్షాన ఎన్ఎస్ఎఫ్ పోరాడుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ మండల నాయకులు కార్తీక్,మహేష్,సాయి క్రిష్ణ, అభి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

- మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక
- సీపీ అంబర్ కిషోర్ ఝా





**మంచిర్యాల, 26, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్, అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. పెత్తందార్ల దురాగతాలకు, నాటి నిరంకుశ రజాకార్లు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ మొక్కవోని ధైర్యంతో పోరాడిన తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆమె సాగించిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని అన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చాకలి ఐలమ్మ త్యాగం, పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని పేదలు, బలహీన వర్గాలు, బాధితులకు అండగా నిలవాలని సీపీ అన్నారు. పోలీసులుగా ప్రజలకు భరోసా కల్పించడం, బాధితులకు న్యాయం అందించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేయాలని, అదే ఆమెకు అందించే నిజమైన నివాళి అని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐలు శేఖర్, సీసీ సందీప్, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే ధ్యేయంగా పీఏసీఎస్‌లు పనిచేయాలి

- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు
- కర్ణమామిడి పీఏసీఎస్‌కు నూతన పాలకవర్గం
- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు శుభాకాంక్షలు



**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో కర్ణమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. రైతుల సంక్షేమం, సహకార రంగం బలోపేతం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పీఏసీఎస్‌లు కీలకంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను గుర్తించి, సహకార స్ఫూర్తితో ముందుకు సాగాలని నూతన పాలకవర్గానికి సూచించారు. అనంతరం కర్ణమామిడి గ్రామ నాయకులు, ప్రజలు కమ్యూనిటీ హాల్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును కోరారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక సర్పంచ్ బొడ్డు భూమయ్య, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, పడ్తనపల్లి పీఏసీఎస్ చైర్మన్, హాజీపూర్ మండల అధ్యక్షులు తోట రవి, మంచిర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలె రాయలింగు, మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఓబీసీ చైర్మన్ వొడ్డె రాజమౌళి, కార్పొరేటర్లు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నాడు తిట్టారు.. నేడు జతకట్టారు!

- నిన్నటి మాటలు మరిచి నేటి దోస్తీలా?
- రైతులకు నీళ్లొస్తే.. మీకెందుకంత మంట?
- విమర్శలు కాదు.. ముందు ఆత్మవిమర్శ చేసుకోండి!
- బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతల ఘాటు విమర్శలు

వనపర్తి, సెప్టెంబరు 26 (ప్రజాజ్యోతి): ఒకప్పుడు తీవ్రంగా విమర్శించిన నాయకుడినే నేడు పక్కన కూర్చోబెట్టుకుని మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలకు కనీసం ఆత్మవిమర్శ కూడా లేదా? అంటూ కాంగ్రెస్ నాయకులు నిప్పులు చెరిగారు. రాజకీయ అవసరాల కోసం నాటి మాటలను నేడు మరిచిపోయి ప్రజల ముందుకొచ్చి కొత్త రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్‌గౌడ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి వాల్యానాయక్ తదితరులు బీఆర్ఎస్ నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మధుసూదన్‌గౌడ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిపై గతంలో బీఆర్ఎస్‌లోనే ఉన్న నాయకులు చేసిన విమర్శలను గుర్తు చేశారు. నాడు ఏ స్థాయిలో విమర్శలు చేశారో.. నేడు అదే నాయకుడి పక్కన కూర్చొని కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం మాటలు మార్చుకోవడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. నిరంజన్‌రెడ్డిపై భూకబ్జాలు, దందాలు, అక్రమాలకు సంబంధించి ఆరోపణలు ఉన్నాయని, వాటిపై సమాధానం చెప్పకుండా మాట్లాడుతూ.. వనపర్తి ప్రజలకు బీఆర్ఎస్ నేతల గత రాజకీయాలు, పాలన తీరుపై పూర్తి అవగాహన ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో కేఎల్ఐ ద్వారా రైతాంగానికి సాగునీరు అందించిన చరిత్ర ఉందన్నారు. కేఎల్ఐ బీఆర్ఎస్ నేతలు రాజకీయ విమర్శలకు దిగడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి వ్యక్తిగత ఆరోపణలు, దూషణలకు దిగడం ద్వారా ప్రజల్లో మరింత దూరమవుతున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. మాజీ మంత్రి




కాంగ్రెస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. ''బీఆర్ఎస్ నాయకులు భయపడితే కాంగ్రెస్ నాయకులు భయపడరు'' అని స్పష్టం చేశారు. వ్యక్తిగత ఆరోపణలు, సామాజిక వర్గాలను కించపరిచే వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. నందిమల్ల అశోక్ చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై సంబంధిత వ్యక్తులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు నీళ్లొస్తే.. మీకెందుకంత మంట? కాంగ్రెస్ అధికార ప్రతినిధి వాల్యానాయక్ కాలువలు దెబ్బతిన్న సమయంలో అప్పటి కాంట్రాక్టర్‌గా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి మరమ్మతులు చేయించి రైతులకు అండగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆరుతడి పంటల వైపు మళ్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రైతాంగ ప్రయోజనాల కోసం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సాగునీటి అంశంపై చర్చించడం స్వాగతించాల్సిన విషయమని చెప్పారు. రైతులకు నీళ్లు అందితే సంతోషించాల్సింది పోయి.. నిరంజన్‌రెడ్డి హయాంలో జరిగినట్లు బీఆర్ఎస్ ప్రభుత్వంపై వచ్చిన భూ వ్యవహారాలు, అక్రమాలు, దౌర్జన్యాల ఆరోపణలపై ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు తిరస్కరించిన రాజకీయాలను తిరిగి రుద్దే ప్రయత్నం చేస్తే ప్రజలు గమనిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, మాజీ వైస్ చైర్మన్లు బి.కృష్ణ, పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, జనార్ధన్‌సాగర్, కౌన్సిలర్లు పితంబర్, ధనలక్ష్మి, విజయలక్ష్మి, మహేశ్వరి, మండల అధ్యక్షుడు నక్క రవికిరణ్ పాల్గొన్నారు.

## దేవరకొండ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ గా మణికంఠ గౌడ్ నియామకం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కోసమై జనసేన పార్టీ కార్యకర్తల నాయకులతో కలిసి జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ కష్టపడుతున్న విధానాన్ని చూసి తమ నాయకునికి సరైన గౌరవం లభించిందని మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఖమ్మం, నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ కీలక నియామకాలు చేపట్టింది. నల్గొండ జిల్లా నియోజకవర్గ దేవరకొండ నియోజకవర్గం కో–ఆర్డినేటర్‌గా డాక్టర్ మణికంఠ గౌడ్ ను నియమిస్తూ జనసేన పార్టీ





ఉత్తర్వులు జారీ ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ నాయకుడిని నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ జనసేన పార్టీ కో–ఆర్డినేటర్ గా డాక్టర్ మణికంఠ గౌడ్ నియామకంపై పార్టీ కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ మణికంఠ గౌడ్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

పార్టీ అప్పగించిన నూతన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు తమ నాయకుడు ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడి బాల్ రెడ్డి,రామన్ గౌడ్,భీమేష్,రమేష్,కమ్మరి శ్రీను,ఉమేశ్,కృష్ణ గౌడ్,మోహన్ బాబు, అశోక్,రమేష్ గౌడ్,యాదగిరి,రఘు, పసుల ఆంజనేయులు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భజన కీర్తనలతో నగరేశ్వర యూత్ వినాయకుడి శోభాయాత్ర

### భక్తులను ఆకట్టుకున్న నగరేశ్వర యూత్ వినాయకుడి శోభాయాత్ర

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో గల నగరేశ్వర యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడు 11 రోజుల పాటు





నిత్య పూజలు అందుకొని నిమజ్జనం సందర్భంగా గణనాథుడిని పూలతో అలంకరించిన ట్రాక్టర్ పై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు భజన కీర్తనల,అడుగుల భజనలు, మహిళలు బొడ్డెమ్మలు వేస్తూ చిన్నారుల నృత్య ప్రదర్శనలతో సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా మధ్య పట్టణ పురవీధుల గుండా అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాథుడు ఊరేగింపుగా నిమజ్జనానికి తరలిరాడు.నేటి యువతను ఆధ్యాత్మికత వైపు మళ్లించేందుకు మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా

భజన కీర్తనలు,అడుగుల భజన, మహిళలు బొడ్డెమ్మలతో గత నాలుగు సంవత్సరాలుగా వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్నట్లు శ్రీ నగరేశ్వర యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భజన కీర్తనల మధ్య నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడిని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగరేశ్వర యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు మెమొంటో అందజేశారు. మఖ్తల్ పెద్ద చెరువు కట్ట వద్ద గణనాథుడికి నగరేశ్వర యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఇట్టి నిమజ్జన శోభాయాత్రలో భజన భక్తులు,మహిళలు, చిన్నారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా కోరే రేణయ్య

### నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే డా వంశీ కృష్ణకి ధన్యవాదాలు తెలిపిన రేణయ్య

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి బ్యూరో): అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరే రేణయ్య ని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా శనివారం నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రేణయ్య మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు విలువలకు కట్టుబడి 2005 సంవత్సరంలో మహబూబ్ నగర్ ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులుగా ఎన్నికై విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశారు 2010 సంవత్సరంలో అచ్చంపేట ఎన్ ఎస్ యు ఐ తాలూకా అధ్యక్షులుగా ఎన్నికై అచ్చంపేట నియోజకవర్గం లో ఎన్ ఎస్ యు ఐ బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారుకాంగ్రెస్ పార్టీకి



రేణయ్య సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించారు అమ్రాబాద్ మండలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేణయ్య పైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి అచ్చంపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ సార్ గెలుపు కొరకు నిరంతరం శ్రమించారు నా మీద నమ్మకంతో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ లో మెంబెర్ గా అవకాశం కల్పించిన అచ్చంపేట గౌరవ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ సార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎంపీ మల్లు రవి కి సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధమ్మకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి రేణయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## 35 రోజుల ఆన్‌లైన్ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

★ ఉపాధ్యాయులు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

గద్వాల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఆంగ్ల భాషలో మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు నిర్వహిస్తున్న 35 రోజుల ఆన్‌లైన్ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ సమావేశం ద్వారా విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు.ప్రస్తుత కాలంలో విద్య,ఉద్యోగాలు,పోటీ పరీక్షలు,ఉన్నత విద్యతో పాటు వృత్తిపరమైన, సామాజిక రంగాల్లోనూ ఆంగ్ల భాషలో మాట్లాడే నైపుణ్యానికి ఎంతో ప్రాధాన్యత ఉందని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయులు ముందుగా తమ ఆంగ్ల భాషా సామర్థ్యాలను మెరుగుపరుచుకుని,ఆ నైపుణ్యాలను విద్యార్థులకు అందించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతిరోజూ కనీసం గంటపాటు సాధన చేయాలని, నిరంతర అభ్యాసంతో ఆంగ్లంలో మాట్లాడటం అలవాటుగా మారుతుందని పేర్కొన్నారు.1వ,తరగతి నుంచి 5వ,తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులు ఈ శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థుల్లో చదవడం,అర్థం చేసుకోవడం,ఆంగ్లంలో మాట్లాడే సామర్థ్యాలను ప్రాథమిక స్థాయి నుంచే అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు ప్రతిరోజూ ఆంగ్లం చదివేలా,సులభంగా మాట్లాడేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేసిన ఉపాధ్యాయులు,విద్యాశాఖ ఉన్నతాధికారులతో కలిసి ఫిన్లాండ్ విద్యా వ్యవస్థపై అధ్యయనం చేసేందుకు వెళ్లి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.విదేశీ పర్యటనలు, ఉన్నత విద్య,పోటీ పరీక్షలు,భవిష్యత్ ఉద్యోగ అవకాశాల్లోనూ ఆంగ్ల భాషా నైపుణ్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు.ఈ శిక్షణ ద్వారా మాట్లాడటంతో పాటు మంచి రాత,విషయాన్ని స్పష్టంగా వివరించే నైపుణ్యాలు కూడా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు.అధికారిక లేఖలు,దరఖాస్తులు,అవార్డుల ప్రతిపాదనలు, నివేదికలను సులభంగా,స్పష్టంగా రూపొందించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు.మారుతున్న కాలానికి,ఉద్యోగ రంగ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో ఆంగ్ల భాషా పరిజ్ఞానం,కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు




ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.హైదరాబాద్‌కు చెందిన ఇంగ్లీష్ శిక్షకుడు రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ 35 రోజుల ఆన్‌లైన్ శిక్షణలో ఉపాధ్యాయులు ప్రతిరోజూ చురుకుగా పాల్గొని,నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో ఆచరణలో పెట్టాలని కోరారు.ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజూ కొత్త విషయాన్ని నేర్చుకునే అలవాటును కొనసాగిస్తూ,తన ఆంగ్ల భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి,శిక్షకుడు రామేశ్వర్ గౌడ్,ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల గౌరవం,సమాజం బాధ్యత: జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం–2026 సందర్భంగా నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో వయోవృద్ధుల హక్కులు, రక్షణ,సంక్షేమానికి సంబంధించిన సమాచార సంచికను జిల్లా



ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,వయోవృద్ధులను గౌరవించడం,వారి భద్రతకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,చట్టపరమైన హక్కులు,అందుబాటులో ఉన్న సేవలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వయోవృద్ధులు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.వయోవృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, వేధింపులకు గురిచేయడం వంటి చర్యలను సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. వయోవృద్ధులపై నిర్లక్ష్యానికి పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.వారి రక్షణ,సంక్షేమానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.వయోవృద్ధుల హక్కులు,రక్షణ,సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన సమాచార సంచికలను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో ఉంచుతున్నట్లు ఎస్పీ తెలిపారు.అవసరమైన సమయంలో వయోవృద్ధులు పోలీసులను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి డి.సునంద,గద్వాల సీఐ టంగుటూరి శ్రీను,జిల్లా బాలల సంరక్షణ అధికారి (డి సి పి ఓ) బి.నర్సింహులు,మహిళా,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకల ఐలమ్మ జయంతి వేడుకలు!

ఆలంపూర్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): అయిజ మున్సిపల్ కార్యాలయంలో వీరనారి చాకల ఐలమ్మ



జయంతి చైర్మన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ బిఆర్.ఎస్ పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్ కౌన్సిలర్లు మరియు ప్రముకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాటపటిమ చిరస్మరణీయమని నేడు మహిళామణులకు ఆదర్శ మూర్తి వారి ఆశయాలు కొనసాగిద్దాం అని తెలంగాణ ఆడబిడ్డలకు ఆదర్శ మహాయోధురాలైన ఐలమ్మ "భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం నాడు రజాకార్లు, దొరల అణచివేతకు వ్యతిరేకంగా ఎరునెక్కి పోరాడిన ఆ ధీర వనిత స్ఫూర్తి మనందరికీ ఎప్పటికీ మార్గదర్శకం. వారు అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ★రజాక్ , డా.. కృష్ణ , మద్దిలేటి, కో ఆప్షన్ సభ్యులు నాగన్న గౌడ్ , మౌలా, ప్రజా సంఘాల నాయకులు ఎమ్మార్పీ.ఎస్ సీనియర్ నాయకులు అంజనేయులు , 7 వ వార్డు ఇంచార్జ్ అశ్వ పెద్దయ్య , చాకలి ఆంజనేయులు,చాకలి అంజి స్నేహ , చాకలి మధు , పూసల వెంకటేష్ , అంజిబాబు , సలీం ,వాల్మీకి నాగరాజు , రజక నరేష్ , మాదన్న , మైబు ,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 28న వనపర్తికి మంత్రి పొంగులేటి

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. అధికారులతో సమీక్ష

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 26 (ప్రజాజ్యోతి): రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నెల 28న వనపర్తి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ శనివారం అధికారిక షెడ్యూల్ విడుదల చేసింది. పర్యటనలో భాగంగా ఉదయం 9.30 గంటలకు పెద్దమందడి మండలం వెల్టూర్ సమీపంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వనపర్తి మండలం చిట్యాల గ్రామ పరిధిలో మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఉదయం 10.30 గంటలకు ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులతో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు.



## తల్లీబిడ్డల సంక్షేమానికి ప్రధాని మోదీ కృషి

### –బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి): భారతదేశంలోని ప్రతి తల్లి బిడ్డలకు అవసరమైన పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అందజేయడంతో పాటు వారికి అన్ని రకాల పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ వారి సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోదీ విశేష కృషి చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానిగా పాలన ప్రారంభించి 25 ఏళ్లు




గడుస్తున్న సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం మక్తల్ మండలంలోని సంగంబండ అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న పోషక మాసోత్సవ కార్యక్రమాలను ఈ సందర్భంగా పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు, శిశువులు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని, అలాగే నాణ్యమైన సరుకులనే అందించాలని ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రసన్న, ఆడెం సత్యనారాయణ, సురేష్, ప్రభాకర్ రెడ్డి, నాగిరెడ్డి, శేఖర్, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ వై.పల్లవి, శిరీష, మానస, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, శోభ,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాలకు రీ-సర్వేతో పరిష్కారం

### కేశంపేటలో 'భూ భారతి' భూ సర్వే పై అవగాహన సదస్సు

రేవల్లి, సెప్టెంబరు 26 (ప్రజాజ్యోతి): భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చేపట్టిన 'భూ భారతి–భూ సర్వే'పై కేశంపేట గ్రామంలో శనివారం అవగాహన సదస్సు



నిర్వహించారు. తహసీల్దార్ సరస్వతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్‌గౌడ్, సర్వేయర్ జీపీవో శేషయ్య పాల్గొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టనున్న రీ–సర్వే ద్వారా భూముల హద్దులు స్పష్టమై, భూ వివాదాల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని అధికారులు తెలిపారు. రైతులు సర్వే సిబ్బందికి సహకరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలి

**తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి**



**సంగెం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సభను హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ మేనేజ్మెంట్ హాల్ లో నేడు జరగబోయే కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరించారు, ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి మాట్లాడుతూ..వరంగల్ జిల్లా పరిధిలోని అన్ని మండలాల నుండి వందలాదిగా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, అంబేద్కర్ వాదులు హాజరై విజయవంతం చేయాలని ,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరు మీద 1976 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సంఘం 1033/77 నెంబర్ తో ఏర్పడి నేటికీ 50 సంవత్సరాలు స్వర్ణోత్సవ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతున్నది, ఇట్టి సుదీర్ఘ కాలంలో అనేకమంది సభ్యులు సంఘ నిర్మాణం కొరకు సంఘ భవిష్యత్ కొరకు కృషి చేయడం జరిగింది, యువత అంబేద్కర్ ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ఆలోచన విధానాన్ని,సామాజిక చైతన్యశీ కొరకు కృషి చేయాలని,అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ యువకులు,యువజన సంఘాలు నిలవాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంగెం సర్పంచ్ పేర్ల లలిత-రమేష్,సంగెం మండల అధ్యక్షులు మెట్టుపల్లి సునీల్,ప్రధాన కార్యదర్శి మహంకాళి మొగిలి,మాజీ సర్పంచ్ గుండేటి బాబు,వార్డ్ మెంబర్ కృష్ణ,టీ సి గుండేటి ఏలీయా,శోభన్,అర్జున్, ఏలీయా ,బుజ్జిబాబు, లచ్చయ్య రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం





**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీ 12వ వార్డులో గల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని శనివారం, అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరై, డోర్నాల లావణ్య శ్రీనివాస్, కందగట్ల మమత, చుంచు సుమలత రాజ్ కుమార్, బిర్రు భవాని మల్లేష్, కొండ ధనలక్ష్మి లబ్ధిదారుల ఇళ్లకు గృహ ప్రవేశం చేశారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలను మంత్రి అందజేశారు. అదే విధంగా చేనేత కుటుంబాలు మగ్గాలపై నేస్తున్న వస్త్రాలను పరిశీలించిన మంత్రి, వారి కళా నైపుణ్యాన్ని అభినందించారు. సంప్రదాయ చేనేతకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో చేనేత కార్మికుల పాత్ర ఎంతో కీలకమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనగామ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధన కోసం బిసిలంతా ఏకం కావాలి

**మచ్చా కుమారస్వామి (మండల ప్రధాన కార్యదర్శి)**



**రాయపర్తి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :** భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బీసీలు తమ వాటా సాధన కోసం. రాజకీయాల కు అతీతంగా ఏకం కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాయపర్తి మండల ప్రధాన కార్యదర్శి మచ్చ కుమారస్వామి అన్నారు. శనివారం మండలంలోని తిరుమలేయపల్లి గ్రామంలో ఐలమ్మ 131 వ జయంతి సందర్భంగా మండల గౌరవ అధ్యక్షులు గజవెళ్లి ప్రసాద్ నేతృత్వంలో తిరుమలాయపల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఐలమ్మ జయంతి సందర్భంగా మచ్చా కుమారస్వామి అను ప్రసాద్ లు మాట్లాడుతూ వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయాలైన ఆత్మగౌరవం,సంపదలో వాటా అధికారం,సాధన కోసం బీసీ హక్కుల సాధన సమితి కృషి చేస్తుందనీ అన్నారు. తెలంగాణలో నిజాంతో కుమ్మక్కైన భూస్వాములు దేశ్ ముఖ్ ల ఆగడాలకు అణిచివేతకు, బానిసత్వానికి వ్యతిరేకంగా ఎదురు తిరిగిన నిప్పు కణిక ఐలమ్మ అన్నారు. పాలకుర్తి విస్నూరీ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి మల్లంపల్లి మక్తేదార్ శేషగిరిరావు,లు ఐలమ్మ కౌలువుకు తీసుకొన్న భూమిని పంటతో సహా వదిలేసి , తన భూముల్లోకి వచ్చి పనులు చేయాలనీ చేసిన ఆదేశాలను ధిక్కరించిన ధీరవనిత ఐలమ్మను లొంగదీసుకోవడానికి భర్తను ఇద్దరు కొడుకులను చంపినా, కూతురు సోమనర్సమ్మను ఎత్తుకెళ్ళి మానభంగం చేసి చంపేసినా చలించకుండా, కమ్యూనిస్టు జెండా చేతబట్టి ఆరుట్ల రామచంద్రారెడ్డి, భీం రెడ్డి నర్సింహారెడ్డిల అండతో తన పంటను కోసి ఇంటికి చేర్చుకొని దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డికి సవాల్ చేయడమే కాకుండా, రాంచంద్రారెడ్డి ఇల్లు కూల్చి మొక్కజొన్న చేను వేసి ధైర్యాన్ని ప్రదర్శించిందన్నారు. తెలంగాణలో భూస్వాములు నిజాం రజాకార్లకు ఆగడాలకు వ్యతిరేకంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అంకురార్పణ చేసిందే ఐలమ్మ అన్నారు.

ఈ పోరాటంతో భూస్వాములు పల్లెలు ఒదిలి పారిపోగా తెలంగాణ భూస్వాముల వెట్టిచాకిరి నుంచి విముక్తి కావడంతోపాటు, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారనీ ఆ పోరాటంలో నాలుగు వేల మంది అమరులైనారనీ అన్నారు. ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాట స్ఫూర్తిగా నేడు బిసిలు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ముద్ర బోయిన ఉప్పలయ్య ఉపాధ్యక్షులు మేరుగు రంజిత్,మేరుగు రమేష్ అన్నెపు సోమయ్య గడ్డం నర్సింహరాములు గోదారి రాములు, ఆవునూరి ఎల్లయ్య, ముద్ర బోయిన సాంబరాజు, బండి రాములు,సంతోష్ గౌడ్ వశపాక బాబు దూకుడు సోమేందర్ బాశబోయిన కుమారస్వామి దొంతర బోయిన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బానిస సంకెళ్లను తెంచిన వీరవనిత
# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### మున్సిపల్ ఛైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మఅని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు. చిట్యాల చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూమి కోసం భుక్తి కోసం బహుజన ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోనీ చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అన్యాయానికి ఎదురు నిలిచి అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది, ఆమె ధైర్యం ఆత్మగౌరవం పోరాట స్ఫూర్తి నేటి తరాలకు స్ఫూర్తిదాయకం, ఐలమ్మ ఆశయాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా సమాజంలో సామాజిక న్యాయం సమానత్వం బహుజనుల హక్కుల సాధన కోసం కృషి చేయడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, మాదాసి రవి, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, ఎలకంటి విజయ్ కుమార్, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, చీకటి స్వరూప ఓదేలు, వేల్పుల శ్రీలత, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి రమేష్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, మోటం రవికుమార్, మాజీ ప్రతినిధులు గాజుల రమేష్, దేవోజు సదానందం, కొయ్యడ సంపత్, వార్డు అధ్యక్షులు గాజుల రాము, బిట్ల మనోహర్, మెరుగు కిరణ్, మంచినీళ్ల నాగరాజు, కొయ్యడ సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి అరుణ, దేవుండ్ల రాంబాబు, కొంకిస అరుణ, నూనె పద్మ, గద్ద జ్యోతి, ఆడెపు రమాదేవి, కొల్లూరి శ్రీహరి, గుడికందుల సదానందం, నాగెల్లి సారంగం, దండెం రతన్ కుమార్, శంకరభక్తుల శివప్రసాద్, గోక వేదప్రకాష్, కొమ్ము వినయ్,ఇస్రం కుమార్, కొల్లూరి భాస్కర్, భూక్య గణేష్, ఉప్పుల షాలోమ్, చీకటి శివమణి, మచ్చకంటి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ-అణచివేతపై తిరుగుబాటు జెండా చకలి ఐలమ్మ!

### ప్రజా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం!



**నర్సంపేట సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట రజక సంఘం పట్టణ అధ్యక్షులు కొల్లూరు లక్ష్మీనారా యణ, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమిది బాలకృష్ణ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సంద ర్భంగా నర్సంపేట పట్టణ రజక సంఘం అధ్యక్షులు కొల్లూరు లక్ష్మీనారాయణ కమిటీ సభ్యులు గడ్డమిది బాలకృష్ణ ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొల్లూరు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. భూస్వామ్య దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటం తెలంగాణ ప్రజా ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయ మన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం పేదలు,రైతులు, కూలీలకు నేటికీ స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. నేటికీ పేదలు, రైతులు, కార్మికులు, కూలీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి హక్కుల సాధనకు సంఘటిత పోరాటాలే మార్గమన్నారు. భూమి, ఉపాధి, కనీస వేతనాలు, తాగునీరు, ఇళ్లు, విద్య, వైద్యం, సామాజిక భద్రత వంటి ప్రజల మౌలిక హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేసే పాలనా విధానాలను ప్రశ్నిస్తూ, పేద-- మధ్యతరగతి ప్రజలపై భారాలు పడకుండా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. కార్మికులు, రైతులు, కూలీలు, మహిళలు, యువతను ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం!

**దోపిడీ-అణచివేతకు వ్యతిరేకంగా ఐక్యమవుదాం! :**

ప్రజా హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమిద్దాం! ఈ యొక్క కార్యక్రమంలో మల్లేష్ ఇల్లందుల సాంబయ్య పున్నం రాజు వావిళ్ళ ఈశ్వర్ గుడి కందుల సదానందం కొల్లూరి మధుకర్ కుర్ర రాహుల్ జిల్లా పెల్లి దినేష్ స్వామి బాబు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి :** బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) హనుమకొండ జిల్లా కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు మాజీ కుడా చైర్మన్, టీజీఏ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడి పేదలు, బడుగు బలహీన వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారని యాదవ రెడ్డి పేర్కొన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం, ఆమె సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలంగాణ సామాజిక ఉద్యమాల చరిత్రలో చాకలి ఐలమ్మకు ప్రత్యేక స్థానం ఉందని, ఆమె ధైర్యం, పోరాట పటిమ, ఆత్మగౌరవం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం







- ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యం
- 24 గంటలు ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు
- పరకాల ఆసుపత్రిని ఏం కేటగిరీకి తీసుకెళ్తాం...
- పరకాలలో ఓపీ సేవలు ప్రారంభం..
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి..

**పరకాల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి :** ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయితో కలిసి ఓపీ వైద్య సేవలను ఆయన ప్రారంభించారు.

అంతకుముందు ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన గణపతి పూజలో ఎమ్మెల్యే, కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రిలోని ఫార్మసీ, జనరల్ వార్డు, గైనకాలజీ, ఏఎన్సీ, ల్యాబొరేటరీ తదితర విభాగాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని ఓపీ సేవలను ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్యులు వివిధ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా 100 పడకల ఏరియా ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి సమస్య లను తీసుకెళ్లి ఆసుపత్రికి సంబంధించిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం 12 విభాగాల్లో సుమారు 27 మంది వైద్యులు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అదనపు వైద్య సదుపాయాలను తమ దృష్టికి తీసుకురావాలని వైద్యాధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించినప్పుడే ప్రజల్లో ప్రభుత్వ వైద్య సేవలపై మరింత నమ్మకం పెరుగుతుందని అన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ఆధునిక వైద్య సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వైద్యులు, సిబ్బంది సహకారంతో పరకాల ఏరియా ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి ఏం కేటగిరీకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పవన్, ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, ప్రజాప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి :** నగరంలోని జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహిస్తున్న 12వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎస్. శ్వేత, ఐపీఎస్ శనివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జేఎన్ఎస్ స్టేడియం క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరమైన వేదిక అని అన్నారు. స్టేడియాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని సూచించారు. పోటీల్లో విజయం సాధించడం కంటే పాల్గొనడమే గొప్ప విజయమని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరైన క్రీడాకారులతో స్టేడియంలో సందడి నెలకొంది.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి :** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా న్యూ శాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, రజక సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని వారు స్మరించుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చేసిన ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## తెలంగాణ తెగువకు ప్రతీక చాకలి ఐలమ్మ..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి :** వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయిందన్నారు. పాలకుర్తి గడ్డ పోరాట స్ఫూర్తిని, తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీరవనితగా ఐలమ్మ నిలిచారని పేర్కొన్నారు. సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, పోరాట పటిమ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి, నేతాని శ్రీనివాస్‌రెడ్డి, సూదాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్..**



**పరకాల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి :** పరకాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. పరకాల పట్టణంలో విద్యారంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, పట్టణ కార్యదర్శి అస్రాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సోదా రామకృష్ణ



**పరకాల, సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి :** పరకాల మున్సిపల్ పరిధిలోని సీతారాంపురం 7వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గునిగంటి సుగుణ కుటుంబాన్ని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నల్లెల్ల అనిల్ కుమార్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, గునిగంటి రఘు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా పాలన..

## రేవంత్‌రెడ్డి సారథ్యంలో సామాజిక న్యాయానికి పెద్దపీట!

**కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు**

**వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు**

తుంగతుర్తి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ...దొరల పెత్తనం, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో స్ఫూర్తిదాయకమని అన్నారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఐలమ్మ ఆశయాల్లోని సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవ స్ఫూర్తితో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పేదలు, మహిళలు, బీసీలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజా పాలన లక్ష్యాలను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఐలమ్మ పోరాటాన్ని సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా గుర్తుచేసింది.

ఐలమ్మ జయంతి జరుపుకోవడం మాత్రమే కాకుండా.. ఆమె ఆశయాలను ఆచరణలోకి తీసుకు రావడమే నిజమైన నివాళి అని కాంగ్రెస్ అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు న్యాయం, సమాన అవకాశాలు, ఆత్మగౌరవం కల్పించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న గ్రంథాలయ చైర్మన్ గంగరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మారగాని వెంకటయ్య, నాయకులు పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, మాజీ ఎంపిటిసి చింతకుంట్ల బాబు, కొండ రాజు, పెండెం రామ్మూర్తి, పెద్ద బోయిన అజయ్, పొన్నాల సృజన్ కుమార్, తప్పట్ల శంకర్,కొండ పరశురాం, గుండగాని మహేందర్, ముత్యాల వెంకటేశ్వర్లు, జలంధర్, కూరపాటి వెంకటేష్, భాష బోయిన వెంకన్న వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ

తుంగతుర్తి, సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి): భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి, కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట దళం లో చేరి భీమిరెడ్డి నాయకత్వం లో పోరాడిన వీరవనిత అవిలమ్మ అని



బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... వీసునూరు దేశ్ముఖ్ ఆగడాలను ఎదిరించిన మహిళా పోరాట స్ఫూర్తిదాత అవిలమ్మ అని అన్నారు. నేటి మహిళా సమాజానికి స్ఫూర్తి దాత త్యాగమూర్తి చాకలి అవిలమ్మ అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు తునికి సాయిలు,మట్టిపెల్లి వెంకట్,గోపగాని రమేష్, తడకమళ్ల రవికుమార్, నల్లబెల్లి వెంకటేష్, ఉప్పుల వీరయ్య, బొంకూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి అనూష అకాల మరణం అత్యంత విచారకరం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి
- అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా

దేవరకొండ, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి) : దేవరకొండ మండలం, గన్యానాయక్ తండ గ్రామ పంచాయతీ (సీతారాం తండ)కి చెందిన నేనావత్ కృష్ణ కుమార్తె, చిన్నారి అనూష అనారోగ్యంతో అకాల మరణం చెందడం అత్యంత విచారకరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ పేర్కొన్నారు.విషయం తెలిసిన వెంటనే నేనావత్ కిషన్ నాయక్ బాధిత కుటుంబాన్ని నేరుగా కలిసి పరామర్శించారు. చిన్నారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని



వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవం తుడిని ప్రార్థిస్తున్నానని, కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, ఎన్. రవి నాయక్, నేనావత్ రమేష్ నాయక్, నేనావత్ గణేష్ నాయక్, రాజు నాయక్, సీతారాం, వినోద్, శ్రీకాంత్ మరియు స్థానిక తండ నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాయపడిన రమావత్ అశోక్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

చందంపేట, సెప్టెంబర్ 26,( ప్రజా జ్యోతి) : చందంపేట మండల పరిధిలోని మనవత్ తండాలో ఇటీవల గణేష్ నిమజ్జనం సందర్భంగా ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన రమావత్ అశోక్‌ను దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శనివారం పరామర్శించారు.ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆరుద్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అశోక్‌ను ఆయన స్వయంగా కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి అశోక్ ఆరోగ్య పరిస్థితిని, అందిస్తున్న చికిత్స



వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితునికి ఎలాంటి లోటు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య బృందాన్ని కోరారు. అశోక్ త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, బొగరాల గణేష్‌లతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మంతపురిలో సోషల్ ఆడిట్

ఆలేరు సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 16వ సామాజిక తనిఖీలు భాగంగా



2025- 2026 సంవత్సరానికి గాను 40 రకాల పనులు చేశారు. 21,35,00 04 ఉపాధికి వేతనాలు చెల్లించారు. మూడు రకాల పంచాయతీ పనులకు గాను 14,00,702 చెల్లించారు.సోషల్ ఆడిట్ గ్రామసభ గ్రామ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంతమందికి పెన్షన్స్ వస్తుంది అనే అంశంపై సామాజిక తనికి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దంతూరి స్వామి, టెక్నికల్ రామాచారి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభావంతులకు న్యాయ అండ

**కలెక్టరేట్‌లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం.. ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి డాక్టర్ పి.శివరామ్ ప్రసాద్,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట కలెక్టరేట్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి): శారీరక, మానసిక వైకల్యాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రత్యేక ప్రతిభావంతులకు చట్టపరమైన రక్షణ, ఉచిత న్యాయ సేవలు అందించేందుకు సూర్యాపేట కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా సంక్షేమ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ (న్యాయ సహాయ కేంద్రం)ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర న్యాయ






సేవాధికార సంస్థ ఆదేశాలు, స్కీమ్–2024 నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి డాక్టర్ పి.శివరామ్ ప్రసాద్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి భవ్య కోవిలతో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్జి డాక్టర్ పి. శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న దివ్యాంగులు, మానసిక వైకల్యాలతో బాధపడు తున్న వారికి న్యాయపరమైన అండగా లీగల్ ఎయిడ్ క్లినిక్ నిలుస్తుందన్నారు. బాధితులకు ఉచిత న్యాయ సలహాలు, మార్గదర్శకత్వం అందించడంతో పాటు వారి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్‌లోనే దివ్యాంగుల కోసం ప్రత్యేక న్యాయ సహాయ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు బాధితులు సంకోచించకుండా క్లినిక్‌ను సంప్రదించి సేవలను పొందాలని సూచించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా అందించే సేవలపై దివ్యాంగులతో పాటు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. హసన్, లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్యానెల్ న్యాయవాది దావుల చిన్న వీరప్రసాద్, పారా లీగల్ వాలంటీర్ జయ, న్యాయ, సంక్షేమ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి విత్తనోత్పత్తిలో మెళకువలపై రైతులకు అవగాహన

ఆలేరు సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని రైతు వేదికలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రైతు విజ్ఞాన కేంద్రం–భువనగిరి కోఆర్డినేటర్ శాస్త్రవేత్త శ్రీలత మరియు కంపసాగర్ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీధర్




ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘం, సోమేశ్వర రైతు సంఘం సహకారంతో నాబార్డ్ ప్రాజెక్టు- 2026 లో భాగంగా వరి విత్తనోత్పత్తిలో పాటించాల్సిన మెళకువలు, నాణ్యమైన విత్తనోత్పత్తి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వరిలో విత్తనోత్పత్తికి అనువైన రకాల ఎంపిక, నాణ్యమైన విత్తన వినియోగం, విత్తనోత్పత్తి సమయంలో పాటించాల్సిన మెలకువలు, పంటలో కల్తీ నివారణ, విత్తన ధృవీకరణ ప్రక్రియ మరియు నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు.విత్తనోత్ప త్తిలో రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా విత్తనాన్ని ఉత్పత్తి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. కార్యక్రమంలో రైతులు విత్తనోత్పత్తికి సంబంధించిన పలు అంశాలపై శాస్త్రవేత్తలను ప్రశ్నించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడిఏ నిర్మల, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈవోలు భార్గవి ,శివకుమార్, సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, ఉప సర్పంచ్ విజయేందర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వీర మల్లయ్య , పిఏసిఎస్ సీఈవో వెంకటరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రమేష్, రైతులు, రైతు సంఘం ప్రతినిధులు మరియు పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిపల్లి మండల సర్వసభ్య సమావేశంలో తీవ్ర ఉద్రిక్తత

గుడిపల్లి, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి) : గుడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్పెషల్ అధికారి రామావత్ దస్రు అధ్యక్షతన ఈరోజు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తీవ్ర ఉద్రిక్తత, వాడివేడి చర్చల మధ్య సాగింది. అధికార, ప్రతిపక్ష పార్టీల సర్పంచుల పట్ల అధికారులు అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరి, అధికారులు తమ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా పట్టించుకోవడం లేదని, కనీసం ఆయా గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని సర్పంచులు ఆరోపించారు. ఒక మహిళా సభ్యురాలైన చిలకమర్రి సర్పంచ్ అశ్విని రాజేందర్ రెడ్డితో పాటు మరో సర్పంచ్ నేలపై కూర్చుని నిరసన తెలుపు తున్నప్పటికీ, అధికారులు కనీసం మానవత్వం కూడా





చూపకపోవడం గమనార్హం. మీ సమస్యలను పరిష్కరిస్తాం, దయచేసి లేచి మీ సీట్లలో కూర్చోండి అని కనీస మర్యాదపూర్వక మాట కూడా అనకుండానే అధికారులు అజెండా ప్రకారం సమావేశాన్ని ప్రారంభించారు. ఒక మహిళా ప్రజాప్రతినిధి పట్ల అధికారులు చూపిన ఈ అగౌరవం సభను ఉల్లంఘించడమేనని స్థానిక నాయకులు మండిపడుతు న్నారు. మండల అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారి, ప్రతిపక్ష గ్రామాల్లోని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు న్నారని సర్పంచులు ఆరోపించారు. ఈ తీవ్ర వివక్షా పూరితమైన ఉదంతంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విచారణ జరిపి తమ గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను, ప్రజా సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

వివక్షకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతిని ధులు సమావేశంలోనే నేలపై కూర్చుని అధికారులకు దండాలు పెడుతూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గుడిపల్లి సర్పంచ్ కున్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిలకమర్రి సర్పంచ్ దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మేము ప్రతిపక్ష పార్టీకి చెందిన సర్పంచులం కావడంతో అధికారులు మా గ్రామాల్లోని సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. గత రెండు సమావేశాల్లోనూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీస స్పందన లేదు. అదే అధికార పార్టీకి చెందిన సర్పంచులు చెబితే మాత్రం పనులు వెంటనే జరిగిపో తున్నాయి. మాపై ఈ వివక్ష ఎందుకు? అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖల

## మందనపల్లిలో పోషకాల వారోత్సవాలు

ఆలేరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపలి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషకాల వారోత్సవాలను అంగన్వాడి టీచర్ రాజమణి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు గర్భిణీ స్త్రీలు మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల పుట్టిన బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిరుమర్తి రేణుక నరసయ్య, ఉప సర్పంచ్ శశిరేఖ, ఆశా వర్కర్ లక్ష్మి , గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు

## ఐకేపీ ఏపీఎం, సీసీ ఏకపక్ష నిర్ణయాలపై మహిళా సంఘాల ఆగ్రహం!

- కోరం లేకుండానే కొత్త సంఘబంధం ఎంపిక చేశారంటూ ఆరోపణలు..
- జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్

తుంగతుర్తి (ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో ఐకేపీ పరిధిలో సంఘబంధం ఎంపిక వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఐకేపీ ఏపీఎం, సీసీ ఏకపక్షంగా వ్యవహరించి, నిబంధనలకు విరుద్ధంగా కొత్త సంఘబంధం సభ్యులను ఎంపిక చేశారని గ్రామంలోని మహిళా సంఘాల ప్రతినిధులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. గానుగుబండ గ్రామంలో మొత్తం 37 సంఘబంధాలు ఉన్నాయని మహిళా సంఘాల ప్రతినిధులు తెలిపారు. గత 11-03-2026న గ్రామ సంఘబంధాన్ని ఎంపిక చేశామని, దాని కాలపరిమితి కేవలం ఆరు నెలలు మాత్రమే పూర్తయిందని పేర్కొన్నారు. అయితే ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించి, కొంతమంది మహిళా సంఘాల సభ్యుల పేర్లు మాత్రమే నమోదు చేసుకుని కొత్త సభ్యులను



ప్రస్తుతం ఉన్న సంఘబంధం సభ్యులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ఏపీఎం యాదమ్మ, సీసీ రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సంఘం సమావేశం ఏర్పాటు చేసి కొత్త సభ్యుల ఎంపిక చేపట్టారని ఆరోపించారు.

### 2/3 మెజార్టీ లేకుండానే ఎంపిక ఎలా?:

సాధారణ సమావేశంగా పేర్కొంటూ అదే రోజు ఎంపిక చేశారని మహిళా సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

అంతేకాకుండా సమావేశానికి హాజరైన వారిలో కొందరు సంఘాల్లో సభ్యులుగా లేని వారి పేర్లను కూడా నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. సంఘబంధం సభ్యుల ఎంపికకు అవసరమైన 2/3 మెజార్టీ లేకుండానే నిర్ణయం తీసుకున్నారని, తగిన కోరం కూడా లేకపోయినప్పటికీ ఎంపిక ప్రక్రియను కొనసాగించడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఏపీఎంను ప్రశ్నించగా, "నా ఇష్టం.. మెజార్టీతో నాకు సంబంధం లేదు" అన్నట్లుగా మాట్లాడారని మహిళా సంఘాల ప్రతినిధులు ఆరోపించారు. అధికారులే నిబంధనలను పాటించాల్సిన పరిస్థితిలో, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.

### కలెక్టర్ జోక్యం చేసుకోవాలి:

సంఘబంధం ఎంపిక ప్రక్రియలో జరిగినట్లు చెబుతున్న అవకతవకలపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని మహిళా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. గ్రామంలోని అన్ని మహిళా సంఘాల సమక్షంలో, నిబంధనల ప్రకారం, పూర్తి కోరం మరియు అవసరమైన మెజార్టీతో కొత్త సంఘబంధం సభ్యులను ఎంపిక చేయాలని కోరారు.అధికారులపై వచ్చిన ఆరోపణలు వాస్తవమా కాదా అన్నది పూర్తిస్థాయి విచారణలో తేల్చాలని, అప్పటివరకు వివాదాస్పదంగా మారిన ఎంపిక ప్రక్రియను పునఃపరిశీలించాలని మహిళా సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మహిళా సంఘాల వ్యవస్థలో పారదర్శకత, ప్రజాస్వామ్య పద్ధతులు, నిబంధనల అమలు తప్పనిసరిగా ఉండాలని వారు స్పష్టం చేశారు.

## సిర్నాపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 26** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ అనిత సాయి, ఉపసర్పంచ్ సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిత సాయి మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ ప్రజల కోసం ధైర్యంగా పోరాడిన వీరవనిత అని కొనియాడారు. ఆమె చేసిన త్యాగం, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. నేటి తరానికి ఆమె స్ఫూర్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఆమె పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేయాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాలను ఏర్పాటు చేసి, ఆమె జయంతిని ఘనంగా నిర్వహించాలని సర్పంచ్ అనిత సాయి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్, గ్రామ పెద్దలు, రజక సంఘ సభ్యులు యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌ను సన్మానించిన రాజు



**ఇందల్వాయి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 26** ఇందల్వాయి--డిచ్‌పల్లి కేంద్రంలోని దూసుగా గ్రామానికి చెందిన దళిత నాయకుడు రామరాజు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ అధ్యక్ష పదవి చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌ను రామరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ.. తమ జిల్లాకు టీపీసీసీ అధ్యక్ష పదవి దక్కడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి అభినందనలు తెలియజేసి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయనతో మాట్లాడారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...! తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలతో పోరాడిన వీరవనిత అని అన్నారు. భూస్వామ్య,దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మామిళ్ళ అంజయ్య, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, గడ్డమీది మహేష్, డిసిసి జనరల్ సెక్రెటరీ, నిమ్మ విజయకుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సబ్బాని కృష్ణ హరి, పంపరి లక్ష్మణ్, మెహర్ బాబాగౌడ్, మాజీ కౌన్సిలర్, చాట్ల వంశీ, సేవాలాల్ యూత్ అధ్యక్షులు, నర్సుల మహేష్, బండారి శ్రీకాంత్, నిరంజన్, ఆబిద్,పండు శ్రీకాంత్, శశి రాహుల్, ఉన్నారు.

## వెంగల్పాడ్ గ్రామంలో వరి పంట క్షేత్ర పరిశీలన

- ఆకుమచ్చ తెగులు, వరి దోమ (బ్రౌన్ ప్లాంట్ హాపర్)

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 26** ఇందల్వాయి మండల కేంద్రంలోని పార్టీ తండా గ్రామపంచాయతీ పరిధిలో తెగులు వరి దోమ పై రైతులకు అవగాహన వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించగా వరి ఆకుమచ్చ తెగులు ( రైస్ లీఫ్ బ్లెస్ట్) దోమ(బ్రౌన్ ప్లాంట్ హాపర్( బి పి హెచ్ ) పురుగు ఉధృతి కొన్ని పొలాల్లో గమనించబడింది. వరి ఆకుమచ్చ తెగులు: ఆకులపై మొదట చిన్న గోధుమరంగు మచ్చలు ఏర్పడి, తరువాత అవి వజ్రాకారంకంటి ఆకారంలో మధ్యలో బూడిద రంగు, అంచుల్లో గోధుమరంగుతో కనిపిస్తాయి. తీవ్రత పెరిగితే ఆకులు ఎండిపోవడంతో పంట దిగుబడిపై ప్రభావం పడుతుంది.నివారణ: ట్రైసైక్లజోల్ 75% డబ్ల్యు పి ఏ 0.6 గ్రా/లీటర్ నీటికి లేదా ప్రొపికోనజోల్ 25% ఈసీ ఏ 1 మి.లీ./లీటర్ నీటికి పిచికారీ చేయాలి. అవసరమైతే 10--15 రోజుల తరువాత పరిస్థితిని బట్టి పునఃపిచికారీ చేయాలి. బిదోమ-బ్రౌన్ ప్లాంట్ హాపర్ ( బి పి హెచ్ ): పురుగులు వరి మొక్కల కింది భాగంలో, నీటి మట్టానికి సమీపంలో గుంపులుగా ఉండి రసాన్ని పీల్చడం వల్ల మొక్కలు పసుపు రంగులోకి మారి, తరువాత ఎండిపోతాయి . దీనిని “హాపర్ బర్న్” అంటారు.నివారణ: పొలాన్ని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, పురుగు ఉధృతి



అధికంగా ఉన్నప్పుడు సిఫార్సు చేసిన పురుగుమందులను మాత్రమే ఉపయోగించాలి. ఉదాహరణకు డైనోటెఫ్యూరాన్ 20 ఎస్ జి ఏ 80 గ్రా/ఎకరానికి లేదా ఫ్లోనికామిడ్ 50 డబ్ల్యు జి ఏ 60 గ్రా/ఎకరానికి ఉపయోగించవచ్చు.



రైతులు అనవసరంగా యూరియా అధికంగా వినియోగించకుండా, సమతుల్య ఎరువుల వినియోగం పాటిస్తూ, పొలాలను క్రమం తప్పకుండా పరిశీలించి తెగుళ్ళు/పురుగుల ప్రారంభ దశలోనే వ్యవసాయ శాఖ అధికారుల సలహాతో నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి,శ్రీకాంత్ ఇండల్వాయి సూచించారు. ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) ఆశయాలను నేటి తరాలు కొనసాగించాలని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరితో పాటు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాడు నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ఆమె ప్రదర్శించిన తెగువ, ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా నిలబడి, తన హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఐలమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ హక్కులు, ఆత్మగౌరవం కోసం ముందుకు సాగేందుకు చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆమె పోరాటం కేవలం ఒక వ్యక్తి లేదా ఒక వర్గానికి సంబంధించినది కాదని, అణగారిన ప్రజల హక్కులు, గౌరవం కోసం సాగిన ఉద్యమానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో కీలక పాత్ర పోషించిన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తోందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ ఆశయ సాధనలో భాగంగా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, మహిళా సాధికారత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె చూపిన పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్లు మహేష్ తదితరులు, టీపీఓ వినీత్, మేనేజర్ భాగ్యలక్ష్మి, ఆర్ఐ సాయిలు, టీపీబీఓలు సాయి కిరణ్, మల్లికార్జున్, గంగభూషన్, ప్రశాంత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.





## గిర్మాపూర్ గురుకుల పాఠశాల, కళాశాలలో అధికారుల తనిఖీ



**కొండాపూర్ ప్రజాజ్యోతి** మండల పరిధిలోని గిర్మాపూర్ తెలంగాణ రెసిడెన్షియల్ (గురుకుల) పాఠశాల/కళాశాలను కొండాపూర్ తహసీల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్యతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల/కళాశాల పరిసరాలు, విద్యార్థుల వసతి, భోజన సదుపాయాలు, తరగతి గదులు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, ఆహార నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల/కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మట్టి వినాయకుడికి ఘనంగా వీడ్కోలు


**రాయికోడ్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడి నిమజ్జన మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు.పన్నెండు రోజులుగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు,భజనలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. నిమజ్జనోత్సవం సందర్భంగా పిల్లలు,పెద్దలు,యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.చిరుతల రామాయణం,భక్తి గీతాలకు నృత్యాలు చేస్తూ,భజనలు చేస్తూ పురవీధుల గుండా గణనాథుడి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.అనంతరం విఘ్నేశ్వరుడిని గంగమ్మ ఒడికి చేర్చి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.


**వేలంలో లడ్డూలకు భారీ ధర**

నిమజ్జనానికి ముందు నిర్వహించిన ప్రసాదాల వేలం పాటలో పెద్ద లడ్డుకు భారీ ధర పలికింది.గ్రామానికి చెందిన ఇందూరి ప్రభాకర్ పెద్ద లడ్డును రూ.75,500 లకు దక్కించుకున్నారు. అలాగే చిన్న లడ్డును అంజలి మోటార్స్ యజమాని, బాదర్‌గామకు చెందిన మెకానిక్ నర్సిములు రూ.50,500 లకు వేలంలో దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు




పలికారు.నిమజ్జనోత్సవం సందర్భంగా భక్తి సందడి నెలకొంది.





## దత్తగిరి బాటలో నడుస్తాం..!

- డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్
- ఘనంగా దత్తగిరి మహారాజ్ 104వ జయంతి వేడుకలు

**జహీరాబాద్, సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )** సత్పురుషుడు, మహాయోగి, ధర్మ స్థాపన కోసం కృషి చేసిన శ్రీపాద వల్లభులు, దిగంబరయోగి దత్తగిరి మహారాజ్ చూపిన ధర్మబాటలో నడుస్తామని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు, మహా మండలేశ్వరులు అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆయన ఆశయాల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. శనివారం దత్తగిరి మహారాజ్ 104 వ జయంతి సందర్భంగా బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో గోపూజ, గురుపాద పూజ, స్వామివారికి రుద్రాభిషేకం, రుద్ర సహిత దత్త యజ్ఞం, పూర్ణాహుతి,





ప్రవచనామృతం, భజన, వస్త్ర, పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ, నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తగిరి మహారాజ్ ప్రారంభించి వేద పాఠశాల, బసవ పురాణం, గోసంరక్షణ, నిత్య అన్నదానం, విశ్వమానవ ధర్మ ప్రచారం, వృద్ధాశ్రమం, అనాథ ఆశ్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందినిగిరి మాత, శ్రీపాద స్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, బోయిని ఎల్లన్న, నాగన్న పాటిల్, బసవరాజ్ పాటిల్, కోట శ్రీనివాస్, సంగయ్య స్వామితో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యతకు చెక్.. ‘ఉల్లాస్’తో అక్షరాస్యత, డ్రైవింగ్ లైసెన్స్‌కు అవకాశం

- 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులు సద్వినియోగం చేసుకోవాలి: ఏపీఎం దేవేందర్

**అందోల్, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి):** నిరక్షరాస్యత నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ‘ఉల్లాస్’ కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులకు అక్షరాస్యులుగా గుర్తింపు పొందే అవకాశం కల్పిస్తున్నట్లు అందోల్ ఏపీఎం దేవేందర్ తెలిపారు. నవభారత సాక్షరత మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఆదివారం మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులకు చదవడం, రాయడం, ప్రాథమిక విషయాలపై అవగాహన కల్పించి అక్షరాస్యత సాధించేలా ప్రోత్సహిస్తారని తెలిపారు. కార్యక్రమం ద్వారా అక్షరాస్యత సాధించిన వారికి సర్టిఫికెట్ అందజేసి అధికారికంగా అక్షరాస్యులుగా గుర్తింపు కల్పిస్తారని చెప్పారు. ముఖ్యంగా ఈ సర్టిఫికెట్ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు కూడా అర్హత సాధించే అవకాశం ఉందని దేవేందర్ తెలిపారు. అక్షరాస్యతతో వ్యక్తిగత జీవితంలోనూ, సామాజికంగా కూడా అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలు, బ్యాంకింగ్, ఇతర సేవలను స్వయంగా వినియోగించుకోవడానికి అక్షరాస్యత ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్థులు సహకరించాలని కోరారు. 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులు, ముఖ్యంగా అక్షరాస్యత సాధించాలనే ఆసక్తి ఉన్న మహిళలు ఉల్లాస్ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం దేవేందర్ పిలుపునిచ్చారు.



## భక్తికి మతం అడ్డు కాదు.. గణేష్ లడ్డూ వేలంలో ముస్లిం యువకుల ఘనత

- కులమతాలకు అతీతంగా వినాయక భక్తి.. రూ.4.45 లక్షలు, రూ.45,100కు లడ్డూలు దక్కించుకున్న ముస్లిం యువకులు





**కల్హేర్. 26.సెప్టెంబర్. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టిలో లడ్డూ వేలంపాట చరిత్ర తిరగరాసింది. సిద్ధి వినాయక గణేశ్ యూత్ ఆధ్వర్యంలో నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. నేతాజీ కూడలిలో నిర్వహించిన లడ్డూ వేలంలో భీమ్రకు చెందిన షేక్ మోహిన్ వేలం పాట పాడి రూ.4,45,000కు లడ్డూ కైవసం చేసుకున్నారు. ముస్లిం వ్యక్తి ఇంత పెద్ద మొత్తంలో వేలం పాడి లడ్డూ దక్కించుకోని అందరిని ఆశ్చర్యపరిచాడు. రూ.45,100కు లడ్డూ దక్కించుకున్న రహీం అబ్బెందలోని హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో వార్కరి సంప్రదాయ భజనలు, కోలాటాలతో శోభాయాత్ర సాగింది. లడ్డూ వేలంలో ముస్లిం యువకుడు ఎండీ రహీం (ముస్తఫా) రూ.45,100కు దక్కించుకున్నారు. గ్రామస్థులు ఆయనను అభినందించారు. కులమతాలకు అతీతంగా పండుగలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

## ఏడీఏగా ప్రవీణ్‌చారి బాధ్యతల స్వీకరణ

**కల్హేర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి ):** నారాయణఖేడ్ వ్యవసాయ డివిజన్ ఇన్‌చార్జ్ ఏడీఏగా నాగలిగిద్ద ఏవో ప్రవీణ్‌చారి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఇప్పటివరకు నారాయణఖేడ్ డివిజన్‌లో ఏడీఏగా విధులు నిర్వహించిన నూతన్‌కుమార్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ప్రవీణ్‌చారికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రవీణ్‌చారి తెలిపారు. రైతులకు వ్యవసాయశాఖ అందిస్తున్న పథకాలు, సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు



# జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థిని ఎంపిక



**నంగునూర్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):-** నిజామాబాద్‌లో ఇటీవల (ఈ నెల 18, 19, 20 తేదీల్లో) జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో గట్లమల్యాల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని బానోతు దీపిక ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ నెల 27, 28, 29 తేదీలలో మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఈ విద్యార్థిని పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్ తెలిపారు. క్రీడా రంగంలో గ్రామానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపికవడం గర్వకారణమన్నారు .జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని దీపికను పాఠశాల ఆప్ కమిటీ చైర్మన్ తిరుమల, గ్రామ సర్పంచ్ ఇంగ నరేష్, ఉపసర్పంచ్ తిప్పని శ్రీను, హాస్టల్ వార్డెన్, గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే, విద్యార్థినికి మెరుగైన శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

● విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయం అని గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఉన్న ఐలమ్మ విగ్రహానికి గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.





# 22 ఏలో పెట్టిన పట్టా భూములను తొలగించాలి



**నంగునూరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):-** కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏలో పట్టా భూములను చేర్చార ని వాటిని 22 ఏ నుండి పట్టా భూములను తొలగించాలని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు శనివారం నాడు మండల పరిధిలోని పాలమాకులలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతుందని రైతుల పట్టా భూములను 22 ఏ లో పెట్టి రైతులను భయభ్రాంతులకు గురిచేసి రైతుల తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొత్తం ల్యాండ్ ను పట్టా ల్యాండ్ ను 22ఏ లో చేర్చి రోడ్డుకు ఒక సర్వే నెంబరు కొంత భాగం పోతే ఆ సర్వే నెంబర్ లో ఉన్న భూమి మొత్తాన్ని 22ఏ లో చేర్చారన్నారు అలా చేర్చిన భూమిని 22 ఏ నుండి వెంటనే తొలగించాలన్నారు ఇలా చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సుమారుగా పాలమాకుల గ్రామంలో 150 ఎకరాల భూమిని 22ఏలో చేర్చారన్నారు తొలగించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎల్లంకి రవీందర్ రెడ్డి వరదలు వేణు చక్రవర్తి వేల్పుల ఐలయ్య దుంబాల శ్రీనివాస్ వేల్పుల శంబయ్య మహేష్ వరదలు ఐలయ్య వెంకటయ్య నాతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం



**కొండపాక, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** –దుద్దెడ చేనేత పారిశ్రామిక ఉత్పత్తి, సహకార సంఘం మనుగడతో పాటు చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తామని సంఘ నూతన అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్ అన్నారు. శనివారం సంఘ ప్రాంగణంలో నిర్వహించిన 76వ సర్వసభ్య మహాసభకు ఆయన అధ్యక్షత వహించారు. నూతన పాలకమండలి బాధ్యతలు స్వీకరించి నెలలు గడుస్తున్నా, గత పాలకమండలి )నుంచి పూర్తి చార్జ్, రికార్డులు అప్పగించకపోవడంతో సంఘం అభివృద్ధి, కార్మికులకు నూలు సరఫరా, సంక్షేమ పథకాల అమలుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. గత పాలకుల అవినీతి, అక్రమాలపై న్యాయబద్ధంగా పోరాడుతామని పేర్కొన్నారు. నూతన పాలకమండలికి తక్షణమే పూర్తి చార్జ్ అప్పగించాలని మహాసభలో తీర్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లగిశెట్టి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు గంగుల గణేష్, కోశాధికారి బొజ్జ నరేందర్, డైరెక్టర్లు, సంఘ సభ్యులు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# రజకులపై భారం మోపుతున్న ప్రభుత్వం



**చిన్నకోడూరు, సెప్టెంబర్26, (ప్రజాజ్యోతి):-** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 250 యూనిట్ల ఉచిత కరెంటును కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి రజకులపై కరెంటు భారం మోపుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం నాడు మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ నాడు రజకులకు అండగా కేసీఆర్ ఉంటే గడిచిన మూడేళ్లలో కాంగ్రెస్ సర్కార్ బీసీలకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో ప్రజలందరికీ అన్ని అర్థమవుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో వేసిన రోడ్లు తప్ప ఇప్పటికి కొత్త రోడ్లు లేవన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డెబ్బైఐదు శాతం రోడ్లను పూర్తి చేశామని మిగిలిన ఇరవైఐదు శాతం రోడ్ల పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. చిన్నకోడూరు నుండి అల్లిపూర్ వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారిందని ఆటోలు, ద్విచక్ర వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి అన్నారు. ఎంత జరుగుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని కనీసం తట్టెడు మట్టి పోయలేదన్నారు. చిన్నకోడూరు నుండి రామునిపట్ల రోడ్డు గుంతల మయంగా మారిందని గుంతలు పూడ్చే తెలివి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు.ఇది కాలంతో వచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువు అన్నారు.తాను గట్టిగా అడిగితే తప్ప రంగనాయక సాగర్లోకి నీటిని వదలలేదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు రాకముందు పెద్ద చెరువు ముప్పై ఏండ్లు అయినా నీళ్లు రాలేదని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో నేడు ఆరు నెలలు మత్తడి దుంకుతుందన్నారు.ప్రాజెక్టుల నిర్మాణంతో బోర్లు అర గజం దూరం పోస్తున్నాయన్నారు.రజక సంఘ నిర్మాణానికి మరో ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ కన్నారెడ్డి,సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాముని శ్రీనివాస్,ఆయా గ్రామాల సర్పంచులు,పార్టీ నాయకులు,రజక సంఘం సభ్యులు తదితరులున్నారు.



# టూరిజం అంటే తీర్థయాత్ర కాదు

● ప్రతి విద్యార్థి దేశ చరిత్ర తెలుసుకోవాలి ● తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ ● ఎంపీ రఘునందన్ రావు

**చిన్నకోడూరు, సెప్టెంబర్26, (ప్రజాజ్యోతి):-** టూరిజం అంటే తీర్థయాత్ర కాదని మన దేశ చరిత్రను తెలుసుకోవటమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో రంగనాయక సాగర్ వద్ద పర్యాటక ప్రదేశాల సందర్శనతో పాటు ఆయా ప్రాంతాలకు సంబంధించిన చరిత్రను గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు హాజరై మాట్లాడారు. పిల్లలకు డి విటమిన్ అందించేందుకు ఆసుపత్రులకు వెళ్తున్న నేటి రోజులలో రెండు మూడు గంటల పాటు విద్యార్థులకు నేరుగా సూర్యరశ్మి తగిలేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కలెక్టర్ హైమావతిని అభినందించారు. పిల్లలకు తెలియాల్సింది గ్రౌండ్, మొబైల్ ఫోన్లు కాదని పిల్లలకు తెలియాల్సింది ప్రకృతి, చరిత్ర అన్నారు. చరిత్రలో ఉన్న ఒగ్గు కథను, ఒగ్గు కళాకారులను మరచిపోతున్న రోజులలో ఒగ్గు కథను ప్రదర్శించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. పర్యాటక రంగంలో మన దేశం ప్రపంచంలో 69వ స్థానంలో ఉండేదని నేడు మోడీ ప్రభుత్వ హయంలో ఆస్థానం 39 కి చేరిందన్నారు. గతంలో భారతదేశం నుండి పక్క దేశాలను చూసేందుకు వెళ్లేవారని నేడు భారత్ ను చూడడానికి పక్క దేశాల నుండి టూరిస్టులు వస్తున్నారన్నారు. 175 దేశాల టూరిస్టులకు ఈ వీసా ఇచ్చి టూరిజంను డెవలప్ చేసుకున్నామన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి సంబంధించి రెండు లక్షల రూపాయలను అందిస్తుందన్నారు. నవంబర్ 22వ తేదీన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయని నెల రోజులపాటు జరగనున్న సమావేశాలకు సిద్దిపేట జిల్లా ఆయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులను 15 మంది చొప్పున 50 మంది విద్యార్థులను ఒక్కో బ్యాచ్ గా ఢిల్లీకి పంపాలని కలెక్టర్ హైమావతికి చెప్పారు. విద్యార్థుల పార్లమెంటు స్టడీ టూర్ లో భాగంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల ఖర్చులను తానే భరిస్తానన్నారు. పార్లమెంటు మొదలుకొని ఢిల్లీలో ఉన్న చూడదగిన ప్రదేశాలన్నింటినీ విద్యార్థులకు చూపిస్తామని ఎంపీ తెలిపారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ అని నేడు రామప్పకు యునెస్కో గుర్తింపు తెచ్చింది మోడీ ప్రభుత్వం అన్నారు. విద్యార్థులు చరిత్రను తెలుసుకుంటేనే భావితరాల భవిష్యత్తు బాగుంటుందన్నారు. అంతకుముందు కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ పర్యాటక ప్రదర్శనలో భాగంగా మన హిస్టరీని, గొప్పతనాన్ని తెలుసుకున్నప్పుడే మనం ఇతరులను గౌరవించగలుగుతామన్నారు. సిద్దిపేట జిల్లాలో ఎన్నో ఆధ్యాత్మిక కేంద్రాలు, టూరిజం స్థానాలు ఉన్నాయన్నారు. ఆధ్యాత్మిక కేంద్రాల గురించి విద్యార్థులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తద్వారా విద్యార్థుల్లో జిజ్ఞాస పెరుగుతుందన్నారు. ప్రకృతికి దగ్గరగా మనం వెళ్తేనే ప్రకృతికి సంబంధించిన విషయాలు తెలుస్తాయన్నారు. టూరిజం అంటే పర్యటన కాదని మన దగ్గర ఉన్న వాటిని తెలుసుకోవడమే అన్నారు. అనంతరం జెండా ఊపి హెరిటేజ్ వాక్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ భవ్య, ఆర్డీవో సదానందం, నోడల్ అధికారి విజయ్ భార్గవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మహేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.









# పేదల కోసం పోరాడిన ధీరవనిత ఐలమ్మ

● కేసీఆర్ పాలనలోనే తెలంగాణ పోరాట యోధుల చరిత్రను వెలుగులోకి తెచ్చాం
● ఐలమ్మ స్ఫూర్తితో అన్యాయాలపై ప్రశ్నించాలి
● హామీల అమలుపై కాంగ్రెస్‌ను ప్రశ్నించాలి
● ప్రజలు ధైర్యంగా ఉండాలి.. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే
● మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
● జక్కాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ









**నారాయణరావుపేట, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** పేదలు కష్టపడి పండించిన పంటను గడీలకు తరలిస్తుంటే దానికి ఎదురొడ్డి పోరాడిన గొప్ప వీరవనిత చాకలి ఐలమ్మ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించి, ఆమె పోరాట స్ఫూర్తిని కొనియాడారు. జాతి, ప్రాంతం, దళిత, బలహీన వర్గాలు, పేదల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వారిని చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. తుపాకులు, ఫిరంగులతో దాడులు చేసినా భయపడకుండా కొడవలి చేతబట్టి పేదలను ఏకం చేసి పోరాడారని గుర్తుచేశారు. చివరి శ్వాస వరకు రాజీ పడకుండా నిలబడినందుకే ఆమె చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

**– తెలంగాణ పోరాట యోధుల చరిత్రను వెలుగులోకి తెచ్చాం**

చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ, దొడ్డి కొమరయ్య, సర్దార్ సర్వాయి పాపన్న వంటి తెలంగాణ పోరాట యోధుల చరిత్రను గత పాలకులు పట్టించుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే వారి చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చి, జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**– ఐలమ్మ స్ఫూర్తితో అన్యాయాలపై ప్రశ్నించాలి**

అన్యాయం జరుగుతున్నప్పుడు ఐలమ్మ చూస్తూ ఊరుకోలేదని, అదే స్ఫూర్తితో ప్రస్తుత అన్యాయాలపై ప్రజలు ప్రశ్నించాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. జక్కాపూర్ గ్రామ ప్రజలు, రజక సోదరులు ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు.

– కులవృత్తుల సంక్షేమం ఆగిపోయిందని ఆరోపణ

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేశామని హరీశ్‌రావు తెలిపారు. ముదిరాజ్‌ల కోసం ఉచితంగా చెరువుల్లో చేప పిల్లలు వదిలామని, గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ, బీమా వంటి కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. ప్రస్తుతం ఇవన్నీ నిలిచిపోయాయని ఆరోపించారు.

**– కాంగ్రెస్ పాలనలో రైతులకు ఇబ్బందులు**

కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు 24 గంటల విద్యుత్ అందించామని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సరఫరా పరిస్థితి సరిగా లేదని హరీశ్‌రావు అన్నారు. రైతుబీమా, రైతుబంధు పథకాలపైనా ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. గతంలో రైతు మరణిస్తే వారం రోజుల్లో రూ.5 లక్షల బీమా సాయం అందేదని, ప్రస్తుతం నెలలు గడిచినా పరిస్థితి మారలేదని పేర్కొన్నారు.

**– కాళేశ్వరం నీటితో దిగుబడులు పెరిగాయి**

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అందడంతో జక్కాపూర్, గోపులాపూర్ ప్రాంతాల్లో రెండు పంటలు పండుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నీళ్లు రాకముందు ఎకరాకు సుమారు 20 క్వింటాళ్ల వరి పండితే, నీరు వచ్చిన తర్వాత 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందని, మొక్కజొన్న కూడా మంచి దిగుబడినిస్తోందని అన్నారు.

**– యూరియా కొరతపై ప్రభుత్వాన్ని నిలదీయాలి**

రాష్ట్రంలో యూరియా బస్తాలు దొరకని పరిస్థితి ఏర్పడిందని హరీశ్‌రావు ఆరోపించారు. యూరియా కొరత, విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయ పరిస్థితుల కారణంగా కౌలు ధరలు కూడా తగ్గిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

**– జక్కాపూర్ అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే జరిగిందని వెల్లడి**

జక్కాపూర్‌లో ప్రాథమిక పాఠశాల, హైస్కూల్, బ్యాంక్, ఆసుపత్రి వంటి వసతులను కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశామని హరీశ్‌రావు తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డబుల్ రోడ్లు నిర్మించామని, ప్రస్తుతం రోడ్ల మరమ్మతులు కూడా సక్రమంగా జరగడం లేదని విమర్శించారు. అలాగే అవ్వాతాతలు, వితంతువులు, బీడీ కార్మికులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ హామీ అమలు కాలేదని హరీశ్‌రావు అన్నారు. మహిళలకు నెలకు రూ.2,500, యువతకు ఉద్యోగాలు వంటి హామీల అమలుపైనా ప్రశ్నలు లేవనెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

**– ప్రజలు ధైర్యంగా ఉండాలి.. మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తది**

ప్రస్తుత పరిస్థితులను చూసి ప్రజలు ధైర్యం కోల్పోవద్దని హరీశ్‌రావు అన్నారు. ఓపికగా ఉండాలని, భవిష్యత్తులో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని, మంచి రోజులు తిరిగి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజలు గొంతెత్తాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోండి

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం

**ములుగు,సెప్టెంబర్,26 (ప్రజాజ్యోతి)** గ్రంథాలయాల సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన ములుగు గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న 17 గ్రంథాలయాలు ప్రజలకు విజ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. దశలవారీగా జిల్లాలో ఉన్న గ్రంథాలయాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలు తెలుసుకుంటున్నానని ఈ సమస్యలపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. పుస్తక ప్రియులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి అక్కడున్న పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందింప చేసుకునే విధంగా అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాల అధికారిని సబిత పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి






**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** దొరల పెత్తనం, భూస్వాములు, రజాకార్ల అరాచక వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగు బాటు చేసి, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని బోయిన్‌పల్లి రజక సంఘం భవనంలో ఆమె చిత్రపటానికి జంపన ప్రతాప్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యసాహసాలను ఆయన స్మరించుకున్నారు. ఆమె ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి జంపన ప్రతాప్ ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లి రజక సంక్షేమ సంఘం సభ్యులు జంపన ప్రతాప్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నర్సింగ్‌రావు, బాలరాజు, రాములు, భుజంగర్, జాంగీర్‌తో పాటు స్థానికులు వరప్రసాద్, ముఖేష్ యాదవ్, ఓం ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం - ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):** నైజాం భూస్వామ్య వ్యవస్థను, దొరల అరాచకాలను ధైర్యంగా ఎదిరించి తన హక్కుల రక్షణ కోసం పోరాడిన తెలంగాణ విప్లవ వీరనారి చాకలి ఐలమ్మ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కంటోన్మెంట్‌లోని మడ్‌ఫోర్ట్ ధోబీఘాట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ, ధైర్యం తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.

స్త్రీ శక్తికి, ఆత్మగౌరవానికి ఐలమ్మ నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఐలమ్మకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. కోఠి మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టి ఆమె స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఐలమ్మ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

## ఐలమ్మ స్ఫూర్తి.. తరతరాలకు ఆదర్శం

- ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి
- ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి) :** పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిని నేటి తరం కొనసాగించాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం చేవెళ్లలోని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్యాయాన్ని, అణచివేతను ఎదిరించి హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పేదల పక్షాన నిలిచిన ఆమె ధైర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు, శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాన్ పాషా, లావణ్య శంకర్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, బుర్ల మహేష్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియాకత్, శ్రీ పాల్, రజక సంఘం అధ్యక్షుడు శివకుమార్, సాయి గౌడ్, రజక సంఘం నాయకులు శ్రీరామ్, శ్రీనివాస్, శివ, రాజు, రవి, పాండు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

- పరిగిలో ఘనంగా 131వ జయంతి వేడుకలు - నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, బహుజన బిడ్డ చాకలి చిట్యాల ఐలమ్మ అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా పరిగిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, ఆధిపత్య ధోరణులు, అహంకార రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం శ్రమించిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, తెగువను ప్రపంచానికి చాటిన నిప్పుకణికగా ఆమె చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.

సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చాకలి ఐలమ్మ త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ ఆమె చూపిన బాటలో సమాజ అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు శివనొళ్ల భాస్కర్, మీర్ తాహేర్ అలీ, మీదిగడ్డ శ్రీనివాస్, రజక సంఘం నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఎం.ఆంజనేయులు





- విద్యార్థుల అభ్యున్నతికి అంకితభావంతో సేవలు.. పుట్టపహాడ్ పాఠశాలకు గర్వకారణమని హర్షం

**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎం.ఆంజనేయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2026కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏఏపీసీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

విద్యార్థుల విద్యా ప్రగతికి విశేషంగా కృషి చేస్తున్న ఆంజనేయులు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే పాఠశాలకు చేరుకుని పదో తరగతి, ఎన్ఎంఎంఎస్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ కనబరుస్తూ వెనుకబడిన వారికి ప్రత్యేక మార్గదర్శకత్వం అందిస్తున్నారు. గత నాలుగు విద్యా సంవత్సరాలుగా 100 శాతం హాజరుతో విధులు నిర్వహిస్తూ సమయపాలన, అంకితభావానికి నిదర్శనంగా నిలిచారు. పాఠశాల అభివృద్ధికి కూడా తనవంతు సహకారం అందించిన ఆయన, తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలలో డయాస్ నిర్మాణానికి సహకరించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంతో పాటు సహపాఠ్య కార్యక్రమాలు, పాఠశాల--సమాజ అనుసంధానంలోనూ చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర బహదూర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏఏపీసీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఎం. ఆంజనేయులు కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ అవార్డు పుట్టపహాడ్ పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని తెలుపుతూ, భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యున్నతికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

# డ్రగ్స్ ఉచ్చులో పడి.. జీవితాలు నాశనం చేసుకోవద్దు






- యువత అప్రమత్తంగా ఉండాలి.. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- రియా స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ డా.ఎస్.చంద్రమౌళి

**చేవెళ్ల, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి):** సరదా పేరుతో మొదలయ్యే డ్రగ్స్ అలవాటు జీవితాలను చీకట్లోకి నెట్టేస్తుందని రియా స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ డా. ఎస్. చంద్రమౌళి హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాల వ్యసనానికి దూరంగా ఉండాలని సూచించారు. శనివారం కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న పొరపాటు, సరదా పేరుతో డ్రగ్స్‌కు బానిసై విలువైన జీవితాన్ని, ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం విద్యార్థుల చదువు, భవిష్యత్తుతో పాటు కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని గుర్తించిన వెంటనే కుటుంబ సభ్యులు, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాధితులను వ్యసనం నుంచి బయటపడేయడంలో విద్యార్థులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మారెడ్డి, హబీబ్, వసుధరాణి, సయ్యద్ షాజీయా, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూమికోసం, భుక్తికోసం, చాకలి ఐలమ్మ పోరాటం





- తెలంగాణ పోరాటానికి ఆమెనే స్ఫూర్తి
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు
- చాకలి ఐలమ్మ గ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** భూమికోసం.. భక్తి కోసం.. నిజాయితీగా పోరాడి సమ సమాజ నిర్మాణానికి తన వంతు సహకారం అందించిన మహోన్నత మహిళా శక్తి చాకలి ఐలమ్మ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కొనియాడారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐలమ్మ ఒక కుటుంబానికో, ఒక రాష్ట్రానికో పరిమితమైన వ్యక్తి కాదని దేశానికే ఆదర్శంగా నిలిచిన మహోన్నత శక్తి అని అన్నారు. రామచంద్ర రెడ్డి వంటి భూస్వాముల దోపిడీని ఎదుర్కొనేందుకు సాయుధ పోరాటంతో ముందుకు సాగిన ఆమె రైతులకు దోపిడీదారుల నుంచి విముక్తి కల్పించారని అన్నారు. తెలంగాణ తొలి, మలి దశ పోరాటాలకు ఐలమ్మ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆమె ఆశయాలను, స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, కొత్వాల్ గూడ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్, శంషాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, నాయకులు గణేష్ గుప్త, రాచమల్ల సిద్దేశ్వర్, సంజయ్ యాదవ్, గణదీర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకటేష్, ప్రభాకర్, సతీష్ రెడ్డి, బండి రమేష్, నాగేష్ యాదవ్, బొబ్బిలి కృష్ణ, మహేష్, సాయి, పృథ్వి గౌడ్, టిడిపి జంగయ్య, శ్రీనివాస్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎన్.నర్సింలు



**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని మిట్ట కోడూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.నర్సింలు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2026కు ఎంపికై సన్మానం అందుకున్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీల చేతుల మీదుగా నర్సింలును శాలువా, పూలమాల, జ్ఞాపిక అలాగే ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మిట్ట కోడూరు గ్రామ సర్పంచ్ పి. మాణిక్యం మాట్లాడుతూ, తమ గ్రామ పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయుడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. నర్సింలు విద్యార్థుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ఆదర్శ ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందడం అభినందనీయమని అన్నారు.

అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అనిత రాణి, ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఉస్మాన్ అలీ, ఉపాధ్యాయులు ఎ. కృష్ణయ్య, రాజు, కవిత తదితరులు నర్సింలుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మైదానంలో మెరుపులు..

**బహుమతుల్లో కొత్త కొల్కొంద విద్యార్థుల హవా!**

ఎస్‌జీఎఫ్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలతో సత్తా చాటిన విద్యార్థులు




**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేట్ మండల పరిధిలోని కొత్త కొల్కొంద గ్రామ జెడ్పీహెచ్ ఎస్ విద్యార్థులు 70వ ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో కబడ్డీలో ప్రథమ స్థానం, వాలీబాల్‌లో ద్వితీయ స్థానం, ఖోఖోలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు ఘనత తీసుకొచ్చారు.

ఈ పోటీల్లో పాఠశాల నుంచి 17 మంది విద్యార్థులు పాల్గొని వివిధ క్రీడాంశాల్లో ప్రతిభను చాటారు. వాలీబాల్‌లో ఆరుగురు, కబడ్డీలో ఆరుగురు, ఖోఖోలో ఆరుగురు విద్యార్థులు పాల్గొన్నారు. మోమిన్‌పేట్ మండలంలో అత్యధిక బహుమతులు సాధించిన పాఠశాలగా కొత్త కొల్కొంద జెడ్పీహెచ్‌ఎస్ నిలిచింది.

విద్యార్థులకు క్రీడా ఉపాధ్యాయుడు వీరేందర్ అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం విజయానికి దోహదపడిందనీ విద్యార్థుల ప్రతిభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఐలమ్మ పోరాటం.. చిరస్మరణీయం

- అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన వీరనారి స్ఫూర్తిని కొనసాగించాలి
- మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**చేవెళ్ల, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి):** పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం చేవెళ్లలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేఎస్ రత్నం మాట్లాడుతూ.. అన్యాయం, అణచివేతకు ఎదురొడ్డి నిలిచి హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేశారన్నారు. మహిళా శక్తికి, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ఆమె ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు అత్తెల్లి మనీషా అనంత్‌రెడ్డి, పి. దయాకర్, బీజేపీ నాయకులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి కృష్ణగౌడ్, మాణిక్యరెడ్డి, శర్వలింగం, బురాన్ విటలయ్య, రజక సంఘం మండల అధ్యక్షుడు శివకుమార్, చాకలి కృష్ణ, రాజు, శివ, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వీర నారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథి ఉప్పల్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :** తెలంగాణ సాయుధ పోరాటం లో ధైర్యసాహసాలతో ప్రజల్లో చైతన్యం రగిలించిన వీరనారి చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలను తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణికగా ఐలమ్మ నిలిచారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటం నేటి తరానికి సైతం స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకోవడంతో పాటు, ఆమె స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలే సమాజ ప్రగతికి బాటలు

### మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి): అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి అన్నారు. కరీంనగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బస్‌స్టేషన్




ఆవరణలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. 2013లో బస్‌స్టేషన్‌కు అంబేద్కర్ పేరు పెట్టగా, 13 ఏళ్ల తర్వాత అదే ప్రాంగణంలో విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను కాపాడుకోవాలని, ఆయన చూపిన మార్గంలో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు కూడా అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావాల్సిన అవసరాన్ని వివరించారు.కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలకు ప్రతిరోజు సమయం ఇవ్వాలి

- పిల్లల వ్యక్తిత్వ వికాసంలో తల్లిదండ్రులదే ముఖ్య పాత్ర
- ప్రముఖ సైకాలజిస్ట్ డా. అడ్డిగ శ్రీనివాస్
- విస్డం స్కూల్ ఆధ్వర్యంలో "హ్యాపీ పేరెంటింగ్" కార్యక్రమం

రాయికల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి): పట్టణంలోని విస్డం హైస్కూల్ ఆధ్వర్యంలో 21వ శతాబ్దంలో పిల్లల పెంపకం తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు అంశాల గురించి "హ్యాపీ పేరెంటింగ్" అనే కార్యక్రమాన్ని శివాజీ రెడ్డి గార్డెన్లో 700 మంది తల్లిదండ్రులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా




నికి ముఖ్య అతిథిగా హాజరైన లైఫ్ స్కిల్ పేరెంటింగ్ కోచ్ డాక్టర్ అడ్డిగ శ్రీనివాస్ మాట్లాడుతూ పోషకులు టైం, టచ్, ట్రస్ట్, టాక్ లాంటి నాలుగు టీలను పాటించాలని, పిల్లలను తప్పు పట్టకుండా వారు చేసే తప్పులు మాత్రమే సవరించాలి అని పిల్లవాడు మారడంలో 80% తల్లిదండ్రులదే కారణం ఉంటుందని తెలిపారు. పిల్లల వ్యక్తిత్వ వికాసంలో తల్లిదండ్రుల బాధ్యతే ప్రముఖంగా ఉంటుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వాంగీన వికాసంలో భాగంగా మానసిక తరగతులు వికాస తరగతులు లైఫ్ స్కిల్ తరగతులు కూడా నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే పోషకులకు కూడా ప్రత్యేకంగా పేరెంటింగ్ తరగతులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ప్రముఖ సైకాలజిస్టులచే నెలకు ఒకసారి విద్యార్థులకు, మూడు నెలలకు ఉపాధ్యాయులకు, 6 నెలలకు ఒకసారి తల్లిదండ్రులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదితారెడ్డి, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నాణ్యతలను పరిశీలించిన హౌసింగ్ ఏఈ

మేడిపల్లి, సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి : జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను హౌసింగ్ ఏఈ హర్షిత, గ్రామపంచాయతీ



కార్యదర్శి ఇళయ చంద్ర లు శనివారం రోజున సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ హర్షిత మాట్లాడుతూ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అదేవిధంగా అక్టోబర్ నెల 1 నుంచి ప్రభుత్వం జారీచేసిన నూతన నిబంధనలు అమల్లోకి వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్యాడ్‌లో ఘనంగా పోషణ మాస ఉత్సవం

భీమారం, సెప్టెంబర్ 26: భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి సలహాల మేరకు సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ అధ్యక్షతన 9వ పోషణ మాస ఉత్సవం, ఈసీసీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో భాగంగా పిల్లలు ఇంటి వద్ద కాకుండా బడిలో ఉండేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. పోషకాహార లోపం లేని గ్రామంగా ఒడ్యాడ్‌ను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంతెన భారతి రాజేందర్, ఉపాధ్యాయులు మురళి, ధనలక్ష్మి , ప్రశాంతి రేఖ, ఏఎన్ఎంలు సరస్వతి, సబిత, ఆశా కార్యకర్త జమున, అంగన్వాడీ టీచర్ పుర్రె భావమ్మ, ఆయమ్మ నాంచారి లక్ష్మి, తల్లులు, పిల్లలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రాకకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### 30న నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం
### భద్రత, ప్రోటోకాల్, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి
### కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి ): ఈ నెల 30న కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీపీ గౌష్ ఆలం, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పర్యటన ఏర్పాట్లపై విస్తృతంగా సమీక్షించారు.





**ప్రతి అంశంపై ముందస్తు ప్రణాళిక:**

ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే ప్రణాళిక చేసుకుని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వీఐపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు పూర్తిచేయడంతో పాటు కార్యక్రమ ప్రాంగణంలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, పార్కింగ్, మైక్ సిస్టమ్, ప్రెస్ గ్యాలరీ తదితర ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్రంలోనే ఒక మోడల్‌గా నిలిచేలా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నోడల్ అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

**భద్రతపై ప్రత్యేక దృష్టి:**

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే వీఐపీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు సంబంధించి ప్రోటోకాల్ నిబంధనలను పాటిస్తూ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రవేశ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజలు గుమిగూడే ప్రాంతాల్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పోలీసు, ఇతర విభాగాల సిబ్బందికి సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, రాకపోకలపై ముందస్తు సమన్వయంతో చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను కూడా అధికారులు సమీక్షించారు. విగ్రహావిష్కరణ, ఇతర అధికారిక కార్యక్రమాలకు అనుగుణంగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. అలంకరణ, విద్యుత్ ఏర్పాట్లు, మైక్ సిస్టమ్, లైటింగ్ తదితర అంశాలను ముందుగానే పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమాన్ని కవర్ చేసే మీడియా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మీడియా ప్రతినిధుల సీటింగ్, సమాచార సేకరణకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు కార్యక్రమాన్ని సజావుగా కవర్ చేసేలా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**నోడల్ అధికారులపై ప్రత్యేక బాధ్యత:**

కలెక్టరేట్‌లో జరిగిన సమావేశం అనంతరం జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లతో మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహించి సీఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ చిత్రా మిశ్రా సమీక్షించారు. ప్రతి విభాగానికి అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతి, ఇంకా చేపట్టాల్సిన పనులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. నోడల్ అధికారులు తమ పరిధిలోని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డీఆర్ఓ స్వామి ఆర్డీవోలు షర్మిల, జల కుమారి పోలీస్ అధికారులు జిల్లా స్థాయి అధికారులు తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురుమల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### రూ.13కే గొర్రె, మేకకు బీమా.. రుణమాఫీకి చర్యలు
### రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి): గొల్ల కురుమల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.




కరీంనగర్ పద్మనగర్‌లోని ఇందిరా గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకల బీమా పథకాన్ని ప్రారంభించారు. గొర్రె లేదా మేకకు ఏడాదికి కేవలం రూ.13 చెల్లిస్తే బీమా కల్పిస్తామని, మిగతా ప్రీమియాన్ని ప్రభుత్వం భరిస్తుందని శ్రీహరి తెలిపారు. గొర్రెల పెంపకందారుల రుణమాఫీకి చర్యలు తీసుకుంటామని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారు. తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి భావితరాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కులవృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కులవృత్తిదారులకు 55 ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని ప్రతిపాదిస్తామని, గొర్రెల పెంపకానికి ప్రభుత్వ ఖాళీ స్థలాలను సంఘాలకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్‌సీడీసీ రుణమాఫీ, కరీంనగర్‌లో హోల్‌సేల్ మాంసం మార్కెట్ ఏర్పాటుపైనా చర్యలు తీసుకుంటామన్నారు. బిడ్డల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఫెడరేషన్ చైర్‌పర్సన్ కే. సరిత తిరుపతయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గొల్ల కురుమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలు కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై చింతకుంటతో పాటు ప్రతిమ మల్టీప్లెక్స్ చౌరస్తా వద్ద ఉన్న చిట్యాల ఐలమ్మ విగ్రహాలకు రజక సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ పోరాట పటిమ, ఆశయాలను స్మరించుకున్నారు.మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం నవాబుల అణచివేతను, భూస్వాముల దౌర్జన్యాలను ఎదురించి నిలబడిన ధీర వనిత చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. కౌలు భూమి కోసం దొరల గూండాలను ఎదిరించి ఐలమ్మ చూపిన తెగువ గొప్ప పోరాట స్ఫూర్తిని అందించిందన్నారు.ఐలమ్మ చూపిన పోరాట బాటలో పయనిస్తూ బహుజన, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.



కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రజక సంఘాల నాయకులు, సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేయడంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు విఫలం

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి:) రైతుల సాగునీటి సమస్యకు కీలకమైన 9వ ప్యాకేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేయలేక పోయిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా పనులు పూర్తికాకపోవడం రైతుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిమ్మాపూర్‌లో 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటికీ ఆ హామీ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. హామీలు కాదు.. పనులు కావాలి.. రైతులకు సాగునీరు కావాలి అని పొన్నాల తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. 9వ ప్యాకేజీ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 28న వీర్నపల్లి మండలంలో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి సిరిసిల్ల జిల్లాకు రానున్న నేపథ్యంలో 9వ ప్యాకేజీ పనుల అంశాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి పనులు ప్రారంభించకపోతే రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, నాయకులు ఉడుగుల యాదగిరి, మద్దుల బుగ్గారెడ్డి, కిరణ్ నాయక్, దాసరి గణేష్, చందుపట్ల లక్ష్మారెడ్డి, శరత్‌రెడ్డి, ప్రకాష్, రంజిత్, సంజీవరెడ్డి, బాలగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, బాలకృష్ణ, దయాకర్‌రెడ్డి, నవీన్, తిరుపతి, నాగరాజు, లక్ష్మణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## బదనకల్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### బదనకల్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ముస్తాబాద్: సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, క్యాషియర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ముస్తాబాద్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ చూపిన పోరాటపటిమ, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.



ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని రజక సమాజం ఐకమత్యంతో ముందుకు సాగాలని, తమ హక్కుల సాధనతో పాటు గ్రామాభివృద్ధి, దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

### ఐలమ్మ స్ఫూర్తితో రజకుల సంక్షేమానికి కృషి చేయాలి

ముస్తాబాద్: సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం అధ్యక్షులు సుద్దాల దేవయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముస్తాబాద్ ఎస్సై జ్యోతి హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం,



వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప యోధురాలు ఆమె అని పేర్కొన్నారు. ఐలమ్మ త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని, రజక వృత్తిదారుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సర్పంచ్, ముస్తాబాద్ ఎస్సై జ్యోతి, వివిధ గ్రామాల రజక సంఘాల అధ్యక్షులు, మండల రజక సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, యువకులు, రజక సంఘం సోదరులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి ): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఫోటోలకు పూల మాలలు సమర్పించి వారిలో మాజీ జెడ్పిటిసి సభ్యులు చిట్టి లక్ష్మణరావు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి సుభాష్ మీసంరాజం నరసింహులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



## గంగారంలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**సత్తుపల్లి సెప్టెంబర్26 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో శ్రీ వీరభద్ర రజక సంఘం ఆధ్వర్యంలో సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చాకలి ఐలమ్మ భవనం వద్ద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పతాకావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం రజక సంఘ సభ్యులు, రజక కుటుంబాలతో కలిసి మోటార్‌సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాట్లాడుతూ ఆనాడు భూమికోసం, భుక్తి కోసం పోరాడిన వీర వనిత అని, ఆమె ప్రతిఫలమే మనందరం సుఖసంతోషాలతో ఉన్నామని, ఆమెను భావితరాలకు ,ఆమె చరిత్ర తెలిసే విధంగా నేటి తరానికి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన), శ్రీ వీరభద్ర రజక సంఘం అధ్యక్షులు కొండపల్లి ఫల్గుణుడు, రజక సంఘ సభ్యులు, రజక కుటుంబాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పలువురు పేర్కొన్నారు.

## ఆరోగ్యమైన జీవనానికి నాణ్యకరమైన పోషకాహారం అవసరం సిడిపిఓ సత్యావతి

◆ ఘనంగా పోషకాహార మాసోత్సవాలు





**సత్తుపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి)** పట్టణంలోని అంగన్వాడీ సెంటర్..5 లో సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలను శనివారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ సత్యావతి హాజరైనారు. ఈ సందర్భంగా కొత్తగా నమోదైన గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనానికి నాణ్యకరమైన పోషకాహారం అవసరమని, గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పోషకాహార విలువలు, తక్కువ ఖర్చుతో ఎలా చేసుకోవాలనే విషయంపై క్షుణ్ణంగా వివరించారు. ఆరోగ్య లక్ష్మీ భోజనం, బాలామృతం క్వాలిటీ, క్వాంటిటీ, ఏడు నెలల నుండి రెండు సంవత్సరాల పిల్లలకు ఎలా అందించాలనే విషయంపై వివరించారు. గర్భిణీగా నమోదు అయిన నాటి నుండి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని, అంగన్వాడీలో అందించే పోషకాహారాలు పాలు,గుడ్డు, భోజనం,తీసుకోవడం వల్ల సుఖ ప్రసవం జరుగుతుందని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రతిజ్ఞను అందరూ కలిసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కమల, అంగన్వాడి టీచర్ రామ్ తున్నీసా, స్వాతి,చిన్నారులు, తల్లులు,గర్భిణీలు పాల్గొన్నారు.

## పాయపూర్‌లో ఘనంగా పోషణ మహోత్సవం

◆ తల్లులు పిల్లలు పోస్ట్ కారంపై అవగాహన పెంచుకోవాలి: సూపర్వైజర్ సుజాత



**కల్లూరు, సెప్టెంబర్ 26 : ప్రజా జ్యోతి** కల్లూరు మండల కేంద్రంలోని పాయపూర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ పర్యవేక్షకురాలు సుజాత మాట్లాడుతూ ప్రతి తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తల్లులు పిల్లలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నట్లు సుజాత తెలిపారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారిని తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారికి విద్యతోపాటు పోషకాహారం అందేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, స్వరాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి, గ్రామస్తులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులను మెరుగైన వైద్య సేవలు అందించాలి

◆ సీఎంఓ కిరణ్ రాజ్‌ను కలిసిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్



**సత్యపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి)** స్థానిక కొత్తగూడెం పట్టణం సింగరేణి ప్రధాని ఆసుపత్రి కార్యాలయం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ను మర్యాదపూర్వకంగా శనివారం కలిసిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్, పోగుల నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని, డిస్పెన్సరీని ఆధునికరించాలని, డిస్పెన్సరీలో గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించాలని పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా సత్తుపల్లిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కుటుంబ సభ్యుల అత్యవసర వైద్య సేవ నిమిత్తం సత్తుపల్లి నుండి ఖమ్మం, హైదరాబాద్, విజయవాడ కార్పొరేట్ హయ్యర్ రిఫరల్ హాస్పిటల్స్ కి పంపించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు గతంలో ఉన్న విధంగా,ఉద్యోగులను సత్తుపల్లి నుంచి హయ్యర్ రెఫరల్ హాస్పిటల్స్‌కు పంపే ప్రక్రియను తిరిగి పునరుద్ధరించాలని ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్ కోరారు. గతంలో ఉద్యోగులను సత్తుపల్లి నుంచే హయ్యర్ రెఫరల్ హాస్పిటల్స్‌కు పంపించారని తెలియజేశారు. సత్తుపల్లి నుండి ఉద్యోగులను హైయర్ రిఫరల్ హాస్పిటల్ కు పంపించుటకు సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ సానుకూలంగా స్పందించి, సింగరేణి సంస్థ ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగుల అత్యవసర వైద్య సేవలను నిమిత్తం పునరుద్ధరించాలని కోరారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి సెప్టెంబర్26 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా,సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డులను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం ప్రారంభించి, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల పరిధిలోని రేజర్ల,రామ గోవిందపురం గ్రామాల్లో కార్డులను పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పాలన ఏర్పడిన నాటినుండి గడపగడపకు సంక్షేమ పథకం అందిందని, స్మార్ట్ రేషన్ కార్డులు వల్ల సంక్షేమ పథకాలు సులభతరంగా లబ్ధిదారులకు అందుతాయి అని, దీనివలన చాలా ఉపయోగాలు ఉండబట్టే ఈ కార్డులను తయారు చేశారని అన్నారు. ఈ విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందటం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారికి, ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, రేజర్ల గ్రామ సర్పంచ్ భీమిరెడ్డి అరుణ, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, రామ గోవిందపురం గ్రామ సర్పంచ్ మౌనిక నరేందర్ రెడ్డి, కొత్తూరు ఉపసర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లిలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీలు

◆ అనుమతులు లేని రక్త పరీక్షా కేంద్రానికి నోటీసులు జారీ

◆ కస్తూర్బా విద్యాలయంలో ఆహార నాణ్యత పరిశీలన.. ◆ విద్యార్థినులకు ఆరోగ్య సూచనలు







**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక రక్త పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఆయన, సరైన అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఓ పరీక్షా కేంద్రానికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పరీక్షా కేంద్రాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, ఆహార పదార్థాలు, నిల్వ గదిని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆహార పట్టిక ప్రకారం భోజనం అందిస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బియ్యం, కూరగాయలు తదితర నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించి విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థినులతో సమావేశమై పౌష్టికాహారం ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రపరుచుకునే విధానం, రేబిస్ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కౌమార దశలో బాలికలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలను వివరించి, విద్యార్థినుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య సహాయక అధికారి మోహన్, ఆరోగ్య పర్యవేక్షకుడు ప్రకాష్ రావు, పాఠశాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక టీచర్లకు పనిఒత్తిడి తగ్గించాలి

◆ చర్ల మండల ఉపాధ్యాయుల డిమాండ్



**చర్ల, సెప్టెంబర్ 26 :(ప్రజా జ్యోతి):** ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై పనిఒత్తిడి తగ్గించాలని చర్ల మండల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఎఫ్ఎల్ఎన్, రెమిడీయేషన్, ఆన్‌లైన్ పనుల పేరుతో సెకండరీ గ్రేడ్ టీచర్లపై అదనపు పనిభారం మోపే చర్యలను విరమించుకోవాలని కోరారు. జీఓ 25ను సవరించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, చర్ల కాంప్లెక్స్ లో సమావేశం అనంతరం ఎస్జీటీలు నిరసన చేపట్టారు.జగిత్యాల జిల్లా చిల్వకోడూరు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ప్రశాంత్ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నేపథ్యంలో ‘సేవ్ ప్రైమరీ టీచర్--సేవ్ ప్రైమరీ స్కూల్’ నినాదాలతో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో బోధనేతర పనులను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల బోధనతో పాటు అదనపు బాధ్యతలు, ఆన్‌లైన్ పనులు అప్పగించడం వల్ల ఉపాధ్యాయులపై తలకు మించిన పనిభారం పడుతోందని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు అన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించి జీఓ 25ను సవరించాలని ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ సంఘాలు వారు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



**చర్ల, సెప్టెంబర్ 26 :(ప్రజా జ్యోతి):** చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబులు, స్థానిక భూస్వామ్య దొరల అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన తెలంగాణ వీరవనిత అని కొనియాడారు. 1895 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం కిష్టాపురంలో జన్మించిన ఐలమ్మ, విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి వంటి భూస్వామ్య దొరల అణచివేతకు వ్యతిరేకంగా తన భూమిని కాపాడుకునేందుకు సాగించిన పోరాటం చారిత్రాత్మకమన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటంలో చాకలి ఐలమ్మ ఆత్మగౌరవానికి, తిరుగుబాటుకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. ఆమె ధైర్యసాహసాలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్డీ అజీజ్, ఎడ్ల రామదాసు, కాకి అనిల్, బీసీ సెల్ అధ్యక్షుడు గోరింట్ల వెంకటేశ్వరరావు, తడికల బుల్లబ్బాయి, మండల యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, వేములవాడ కృష్ణ, అంకాల శ్రీను, గంధం రాజు, రజక సంఘం నాయకులు రేగళ్ల సుధాకర్, ఇజ్రాయిల్, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన సుధారాణి

◆ సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ



**సత్తుపల్లి సెప్టెంబర్26 (ప్రజా జ్యోతి)** సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కందుకూరులో గల ఎస్సీ కాలనీలో సుమారు 40 మంది వృద్ధులకు సుధా చారిటబుల్ ట్రస్ట్ అధినేత , అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు కోనకళ్ళ సుధారాణి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం పట్ల వారికి చేయూతగా ఉంటాయని, వృద్ధ వయసులో వాళ్ళని మంచిగా చూసుకోవాలని, వాళ్లకు కావాల్సిన అందించి, జన్మనిచ్చిన రుణాన్ని తీర్చుకోవాలని తెలియజేశారు.

## పోషణ మాసంలో గర్భిణికి శ్రీమంతం



**చర్ల, సెప్టెంబర్ 26 :(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా ఆంజనేయపురం సెక్టార్ పరిధిలోని ఆంజనేయపురం అంగన్‌వాడీ కేంద్రంలో మర్లపాటి శ్రావణి--మధు దంపతులకు శనివారం శ్రీమంత వేడుకను ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకకు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పోషణ మాసం లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ కె. రేవతి, సూపర్‌వైజర్లు స్వరూప రాణి, ఆదిలక్ష్మి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ నాగరాజు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డిఎం



**ఇల్లందు, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** ఇల్లందు డిపోలో శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణికులు అడిగిన వివిధ రకాలైన ప్రశ్నలకు ఇల్లందు డిపో మేనేజర్ సుభాషిని బదులిచ్చారు. ఇల్లెందు నుంచి విజయవాడ, ఇల్లెందు నుండి వరంగల్ సిద్దిపేట మీదుగా మెదక్ కొత్త సర్వీసులు ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరగా ఉన్నతాధికారులతో చర్చిస్తానని పేర్కొన్నారు. ఇల్లందు పట్టణంలోని జగదాంబ సెంటర్ లో మూలమలుపు వద్ద బస్సులు ఆపుతున్నారని, గవర్నమెంట్ హాస్పిటల్ స్టేజి వద్ద, ఓపెన్ కాస్ట్ స్టేజి వద్ద, నిజాంపేట స్టేజి వద్ద బస్సులను ఆపడం లేదని ఫిర్యాదు చేయడం జరిగిందని వాటిని కూడా పరిష్కరిస్తానని డిఎం తెలిపారు. మహబూబాబాద్ రూట్ లోని సత్యనారాయణపురం నుండి చిన్న కిష్టాపురం, పెద్ద కిస్టాపురం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరగా ఉన్నతాధికారుల సూచనల మేరకు సమస్యను పరిష్కరిస్తానని తెలిపినట్లు డిఎం పేర్కొన్నారు. ఖమ్మం నుంచి ఇల్లెందుకు రాత్రి పది గంటలు దాటిన తర్వాత బస్సు సౌకర్యం కల్పించాలని, ఖమ్మం నుండి నేరుగా గుండాలకు సర్వీస్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరారు. ఇల్లందు నుంచి వయా ఆళ్లపల్లి క్రాస్ రోడ్ మీదుగా మర్కోడుకు పల్లె వెలుగు సర్వీస్ నడిపించాలని ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు ప్రయాణికులు కోరడం జరిగింది. ఇల్లందు నుంచి వయా శెట్టిపల్లి మీదుగా గుండాలకు ఉదయం 8 గంటలకు బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. ఇల్లందు మాణిక్యారం రూట్ లో మసివాగు, ముత్తారంపట్ట, వీరాపురం, శాంతి నగరం, ఒంపు గూడెం గ్రామాల మీదుగా మాణిక్యారం సర్వీసును నడిపించాలని కోరారు. ఇల్లందు నుండి హైదరాబాద్ కు ఒక ఏసీ సర్వీసును ఏర్పాటు చేయాలని, ఇల్లందు కొత్తగూడెం రూట్ లో బొజ్జయిగూడెం స్టేజి వద్ద ఎక్స్ప్రెస్ బస్సులను ఆపాలని కోరారు. ఇల్లందు బస్ స్టేషన్ లో మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను 24 గంటలు తెరిచి ఉంచాలని, ఇల్లందు నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సు సమయాలను తెలుపు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రయాణికుల నుంచి వచ్చిన వివిధ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని వారి అమూల్యమైన సూచనలను తప్పకుండా ఆచరణలో పెడతామని ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని డిపో మేనేజర్ తెలిపారు.

## ఇల్లందు సబ్ జైలును సందర్శించిన జడ్జి

**ఇల్లందు, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** ఇల్లందు సబ్ జైల్‌ను శనివారం ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం సందర్శించి పలు రికార్డులు, సబ్ జైల్ పరిసరాలను పరిశీలించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని సూచనలు చేశారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ఖైదీలు పరిశుభ్రత పాటించాలని, ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు కోర్టు సూపరిండెంట్ శ్రీరంగం రామకృష్ణ, సబ్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గోదావరిలో పెరుగుతున్న వరద

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుల్లో వణుకు పట్టిస్తోంది. సాధారణంగా ప్రతి సంవత్సరం జులై, ఆగస్టు నెలల్లో వరద పోటు ఉంటుంది. అయితే ఈ సంవత్సరం ఆగస్టు 1న గోదావరి ప్రవాహం 56.1 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరిక దాటింది. దీంతో నదీ తీరప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. ఆ తర్వాత వరద ప్రవాహం శాంతించడంతో మరిప, పత్తి, వరి వంటి పంటలు సాగు చేస్తున్నారు. మరోవైపు ఇంద్రావతి నుంచి వరద ప్రవాహం గోదావరిలోకి వస్తుండటంతో దానికి దిగువన ఉన్నపేరూరు దుమ్ముగూడెం వైపు ఈ ప్రభావం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం భద్రాచలం వద్ద ఉదయం 9 గంటల సమయంలో ప్రవాహం 18 అడుగుల మేర నమోదైంది. అయితే సాయంత్రం 5 గంటల సమయానికి ప్రవాహం 20.2 అడుగులు పెరగింది. దీంతో 1.9 లక్షల క్యూసెక్కును దిగువకు వదిలారు. గోదావరి నదీ తీరం వెంట వర్షపాతం నమోదు కావడంతో వరద పెరిగే వీలుందని అంచనా వేస్తున్నారు. జిల్లాలో గోదావరి పరివాహ ప్రాంతాల్లో వరద పరిస్థితిపై కలెక్టర్ అంకిత్ కొత్తగూడెం నుంచి శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. పంటలు, పాఠశాలలు, ఇళ్లు, రహదారులు, వంతెనల నష్టంపై మండలాల వారీగా వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రాణహిత నుంచి లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అనుసరించి 25 నుంచి 30 అడుగుల వరదొచ్చే అవకాశం ఉందనన్నారు. అయితే లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ములకలపల్లి వద్ద దెబ్బతిన్న వంతెనపై రాకపోకలను నిలిపి వేసి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ జలాశయంలోకి భారీగా వరద చేరుతోంది. గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో గోదావరి నది పరీవాహక ప్రాంతంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండటంతో జలాశయంలోకి వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 19.59 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో 17,545 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వస్తుండగా, అధికారులు 9,823 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వీటిలో నంది పంప్ హౌస్ ద్వారా 9,450 క్యూసెక్కులు, హైదరాబాద్ మెట్రో పాలిటన్ తాగు నీటి అవసరాల నిమిత్తం 252 క్యూసెక్కుల నీటిని, ఎన్టీపీసీ విద్యుత్ అవసరాలకు 121 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో చినుకు లేక ఆవేదన చెందుతున్న వేళ ఈ వర్షాలతో అన్ని వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మొగళ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గోదావరి లంకలో మిరప మొక్కలు నాటేందుకు వెళ్లిన సుమారు 185 మంది వ్యవసాయ కూలీలు గోదావరి వరద ఉద్ధృతిలో చిక్కుకున్నారు. గోదావరి నదిలో నీటిమట్టం ఒక్కసారిగా పెరగడంతో లంక ప్రాంతంలోని మిరప తోటల్లో పనిచేస్తున్న కూలీలు బయటకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరద ఉద్ధృతి మరింత పెరుగుతుండటంతో కూలీలు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఓ రైతు వెంటనే పడవ సహాయంతో లంక ప్రాంతానికి చేరుకుని, అక్కడ చిక్కుకున్న కూలీలను ఒక్కొక్కరిని పడవలోకి ఎక్కించి సురక్షితంగా ఒడ్డుకు తరలించారు. అనంతరం సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. పడవలను ఏర్పాటు చేసి లంకలో చిక్కుకున్న మిగిలిన వారిని కూడా సురక్షితంగా ఒడ్డుకు తరలించారు. అధికారుల సమన్వయంతో సుమారు 185 మంది కూలీలను సురక్షితంగా బయటకు తీసుకురావడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. గోదావరిలో వరద ఉద్ధృతి కొనసాగుతున్న నేపథ్యంలో లంక ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## 13 కొత్త బస్టాండ్లు ఏర్పాటు

బస్టాండ్లలో షాపులు, వ్యాపార సముదాయాల కేటాయింపుపై ఆసక్తి ఉన్న వ్యాపారులు ఆర్టీసీ యాజమాన్యాన్ని సంప్రదించవచ్చని సంస్థ తెలిపింది. కొడంగల్, మద్దూరు, కోస్గి, హుస్నాబాద్‌లలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు వెల్లడించింది. కొడంగల్‌లో 1.91 ఎకరాల స్థలంలో బస్టాండ్ నిర్మాణానికి రెండు ప్రతిపాదనలు రూపొందించారు. మొదటి ఆప్షన్‌లో 39,558 చదరపు అడుగుల విస్తీర్ణంతో రూ.15.82 కోట్ల అంచనా వ్యయాన్ని నిర్ణయించారు. రెండో ఆప్షన్‌లో 28,832 చదరపు అడుగుల విస్తీర్ణానికి రూ.11.53 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. కోస్గిలో 1.55 ఎకరాల స్థలంలో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొదటి ఆప్షన్ ప్రకారం 41,400 చదరపు అడుగులకు రూ.15.08 కోట్లు, రెండో ఆప్షన్‌లో 24 వేల చదరపు అడుగులకు రూ.9.60 కోట్లు వ్యయం కానుంది. మద్దూరులో 1.05 ఎకరాల్లో బస్టాండ్ నిర్మించనున్నారు. మొదటి ఆప్షన్‌లో 19 వేల చదరపు అడుగుల విస్తీర్ణానికి రూ.7.60 కోట్లు, రెండో ఆప్షన్‌లో 11,200 చదరపు అడుగులకు రూ.4.48 కోట్లతో నిర్మించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ ఆధునిక బస్టాండ్లు మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడంలో కీలకంగా మారే అవకాశం ఉంది. బస్సుల కోసం వేచి ఉండేందుకు సౌకర్యవంతమైన హాళ్లు, ఆహార కేంద్రాలు, ఇతర వాణిజ్య సదుపాయాలు అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు ఇబ్బందులు తగ్గుతాయి. అదే సమయంలో బస్టాండ్లలో ఏర్పాటు చేసే దుకాణాలు, ఫుడ్ కోర్టులు, వ్యాపార సముదాయాల ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు లభించవచ్చు. స్థానిక ఉత్పత్తులు, ఆహార పదార్థాలు విక్రయించే వ్యాపారులకు కూడా కొత్త మార్కెట్ ఏర్పడే అవకాశం ఉంటుంది. అయితే, ఈ అవకాశాలు ఎంతమేర వాస్తవ ఆదాయంగా మారుతాయనేది దుకాణాల కేటాయింపు విధానం, అద్దెలు, ప్రయాణికుల రద్దీ, వ్యాపార కార్యకలాపాలపై ఆధారపడి ఉంటుంది. మొత్తంగా, ఈ బస్టాండ్లు కేవలం ప్రయాణికులు బస్సులు ఎక్కి దిగే ప్రదేశాలుగానే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా, వాణిజ్యం, స్థానిక ఉపాధిని అనుసంధానించే కేంద్రాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

### నిమజ్జనం పేరుతో

# ప్రజాధనం వృథా?

## మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం శూన్యం

**హిందూ పండుగలపై రాజకీయ ప్రసంగాలు సరిపోవు.. భక్తుల సమస్యలపై చిత్తశుద్ధి ఏది?**

**రూ.10 లక్షల బిల్లుల ఆమోదంపై సమగ్ర విచారణ జరపాలి**

**మున్సిపల్ నిర్ణయాలపై కలెక్టర్ దృష్టి సారించాలి పట్టణ గణేష్ భక్తుల డిమాండ్**

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

నిమజ్జనం ఏర్పాట్ల కోసం సుమారు రూ.10 లక్షల బిల్లులు ఆమోదం పొందినట్లు పేర్కొంటున్న నేపథ్యంలో, ఆ నిధులు ఏ పనులకు ఖర్చు చేశారు? పనుల వాస్తవ విలువ ఎంత? నాణ్యత ఎలా ఉంది? అనే అంశాలను అధికారులు ప్రజల ముందు పారదర్శకంగా వెల్లడించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

హిందూ పండుగల పరిరక్షణ పేరుతో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మాటలు కోటలు దాటిస్తున్నప్పటికీ.. ప్రజా సమస్యల విషయంలో వారి కార్యాచరణ ఎక్కడ? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజాధనం వృథా అవుతోందని ఆరోపణలు వస్తున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

> **హిందూ పండుగలు, గణేష్ ఉత్సవాల విషయంలో రాజకీయ పార్టీలు పెద్దఎత్తున మాట్లాడటం కాదు.. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఆచరణలో ఏమి చేస్తున్నారో చూపించాల్సిన అవసరం ఉందని సదాశివపేట పట్టణ ప్రజలు, గణేష్ భక్తులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పేరుతో ప్రజాధనం ఖర్చు చేస్తున్న తీరుపై ఇప్పుడు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**

**భక్తుల విశ్వాసంతో ఆటలాడొద్దు**



గణేష్ నిమజ్జనం అనేది భక్తులకు అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమం. అలాంటి కార్యక్రమం పేరుతో ప్రజాధనం దుర్వినియోగం జరుగుతోందన్న అనుమానాలు తలెత్తకుండా అధికారులు పూర్తి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉంది. భక్తుల విశ్వాసాన్ని, హిందూ సమాజం మనోభావాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకుండా.. నిమజ్జన ఏర్పాట్లలో నిజమైన సేవాభావాన్ని చూపాలని ప్రజలు కోరుతున్నారు.

**కమిషనర్ నిర్ణయాలపై అనుమానాలు?**

సదాశివపేట మున్సిపల్ పరిధిలో నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించి తీసుకున్న కొన్ని నిర్ణయాలపై కూడా స్థానికంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ తీసుకున్న నిర్ణయాలు నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయా? అన్ని పనులకు అవసరమైన అనుమతులు, అంచనాలు, బిల్లులు, పనుల పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచారా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రజాధనందుర్వినియోగమైందన్న ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.. ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను అధికారికంగా వెల్లడించాలి అని పట్టణ గణేష్ భక్తులు కోరుతున్నారు.

**కలెక్టర్ విచారణకు భక్తుల డిమాండ్**

నిమజ్జనం ఏర్పాట్ల కోసం ఆమోదించిన రూ.10 లక్షల బిల్లులు, పనుల అంచనాలు, టెండర్లు/అనుమతులు, పనుల వాస్తవ పరిస్థితి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. హిందూ పండుగలను రాజకీయ వేదికలుగా మార్చకుండా, భక్తుల విశ్వాసాన్ని గౌరవించి, ప్రతి రూపాయి ప్రజాధనం బాధ్యతగా ఖర్చు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. నిమజ్జనం భక్తికి ప్రతీక.. ప్రజాధనం వృథాకు వేదిక కాకూడదని వారు స్పష్టం చేస్తున్నారు.

### పూరి గుడిసె లేకుండా ప్రతి కుటుంబానికి

# పక్కా ఇల్లు

అనంతరం ప్రెస్టన్ కళాశాల గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేసి బహిరంగ సభలో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కొన్ని నియోజకవర్గాలకే ఇళ్లు ఇచ్చారని, అందులోనూ అసలైన అర్హులకు ఇళ్లు దక్కలేదని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం నిరంతరం పనిచేస్తోందని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను కూడా కొనసాగిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గం సమిష్టిగా పనిచేస్తూ రాష్ట్రంలోని ప్రతి గుడిసెను పక్కా ఇల్లుగా మార్చేందుకు కృషి చేస్తోందన్నారు.


ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో ఎలాంటి పైరవీలకు తావులేకుండా అత్యంత నిరుపేదలైన గుడిసెల కుటుంబాలకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని పొంగులేటి తెలిపారు. ఇందులో భాగంగా జనగామ నియోజకవర్గ పరిధిలో సుమారు 500 పూరి గుడిసెల కుటుంబాలను గుర్తించి వారందరికీ కొత్త ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనుందని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి తొలి విడతగా 3,500 ఇళ్లు మంజూరు చేశామని మంత్రి చెప్పారు. ఇంటి నిర్మాణం ఏ స్థాయిలో ఉందో దాని ఆధారంగా ఎలాంటి లంచం లేకుండా, ఎవరి దగ్గరకు వెళ్లి అడగాల్సిన అవసరం లేకుండా ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.72 వేల చొప్పున ఇస్తామని చెప్పి, ఆ తర్వాత రెండు లక్షల ఇళ్లకు మంజూరు చేసిందని పేర్కొన్నారు. కేంద్రం నుంచి వచ్చిన జాబితాను బట్టి లబ్ధిదారులపై భారం పడకుండా 45 వేల ఇళ్లకు ఇప్పటికే చివరి బిల్లులు చెల్లించినట్లు చెప్పారు. నిర్మాణం పూర్తయిన మిగిలిన 1.80 లక్షల ఇళ్లకు కూడా చివరి బిల్లులు చెల్లించే బాధ్యతను గృహ నిర్మాణ శాఖ మంత్రిగా తాను తీసుకుంటానని పొంగులేటి స్పష్టం చేశారు. తెలంగాణలో కులమతాలకు అతీతంగా పూర్తిగా పారదర్శకంగా ఇందిరమ్మ పాలన కొనసాగుతోందన్నారు. వచ్చే దసరా నాటికి రాష్ట్రంలో మొత్తం 2.18 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయని తెలిపారు. పేదల కళ్లలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వెల్లడించారు.

## శత్రుత్వ చర్యలను పూర్తిగా నిలిపివేయాలి



సంప్రదింపులు జరుపుతున్నాం. యుద్ధాన్ని ముగించడానికి మా షరతులను ఖతార్ వాషింగ్టన్‌కు తెలియజేసింది. ఇప్పుడు మేము యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ స్పందన కోసం ఎదురుచూస్తున్నాము" అని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా టెహ్రాన్ తన వైఖరిని స్పష్టం చేస్తూ, ట్రంప్ బెదిరింపులకు తాము భయపడేది లేదని, ఈ షరతులను అంగీకరించడం వాషింగ్టన్ ప్రయోజనాలకే మంచిదని రెజాయీ హెచ్చరించారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ఐఆర్‌జీసీ, సైన్యం, భద్రతా దళాలతో సహా తన సాయుధ దళాలన్నింటికీ ఇరాన్ అత్యున్నత స్థాయి హెచ్చరిక అయిన 'కోడ్ 100'ను జారీ చేసింది. ఈ పరిణామంతో అప్రమత్తమైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ క్యాంప్ డేవిడ్‌లో తన వీకెండ్ సెలవును కుదించుకుని వైట్ హౌస్‌కు తిరిగి వస్తున్నారు. అలాగే, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా తన అమెరికా పర్యటనను అర్ధాంతరంగా ముగించుకుని స్వదేశానికి బయలుదేరారు. మిడిల్ ఈస్ట్ లోని అమెరికా రాయబార కార్యాలయాలన్నీ ఇప్పటికే భద్రతా హెచ్చరికలు జారీ చేశాయి. మరోసారి అమెరికా దాడి చేసే అవకాశం ఉందని ఇరాన్ సైనిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు తమ సైనిక వ్యూహాన్ని సిద్ధం చేసుకున్నట్లు రెజాయీ తెలిపారు. ప్రస్తుత ప్రణాళికలు గల్ఫ్ నుంచి ఒమన్ గల్ఫ్, అరేబియా సముద్రం వరకు విస్తరించి ఉన్న అమెరికా నేవీ స్థావరాలను టార్గెట్ చేశామని హెచ్చరించారు. భవిష్యత్తులో మళ్లీ దాడి జరిగితే ఆ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలతో పాటు, స్థానిక అమెరికన్ వ్యాపారాలు, కంపెనీలను కూడా లక్ష్యంగా చేసుకుని భారీ ప్రతీకార చర్యలుంటాయని స్పష్టం చేశారు. రాన్ అణు కార్యక్రమంపై స్పష్టం చేస్తూ... అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం నుండి వైదొలగాలని టెహ్రాన్ ప్రస్తుతం నిర్ణయించుకోలేదని రెజాయీ స్పష్టం చేశారు. అయితే అమెరికా అనుసరించే విధానాలే ఇరాన్‌ను ఆ దిశగా ఆలోచించేలా చేస్తున్నాయని హెచ్చరించారు. ఇరాన్ అణు విధానంలో ఎలాంటి మార్పు రాలేదని, అణ్వాయుధాల వాడకాన్ని నిషేధించే నిబంధనలకు తాము కట్టుబడి ఉన్నామని రెజాయీ స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్ కాల్పుల విరమణ ప్రతిపాదనను అమెరికా తిరస్కరించినట్లు తెలుస్తోంది. నవంబర్‌లో అమెరికాలో జరగనున్న మధ్యంతర ఎన్నికల తర్వాత ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసేందుకు ట్రంప్ సిద్ధమవుతున్నట్లు ఆ దేశ మీడియో తెలిపింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా తమ దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే.. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడంతో పాటు అణుచర్చలను పునరుద్ధరిస్తామని ఇరాన్ శాంతి చర్చల్లో ప్రతిపాదించింది. ఖతార్ మధ్యవర్తుల ద్వారా టెహ్రాన్ తన ప్రతిపాదనలను అమెరికాకు తెలియజేసింది. తమ ప్రతిపాదనలకు ఒప్పుకుంటే హర్మూజ్‌ను ఏడు రోజుల్లో తిరిగి తెరుస్తామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఇటీవల ప్రకటన చేశారు. అయితే టెహ్రాన్ ప్రతిపాదనలపై ట్రంప్ విముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. శాంతి చర్చలకు ఇరాన్ కట్టుబడి ఉంటుందా? అనే దానిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందేహాలు వ్యక్తం చేసినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. హర్మూజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ అమెరికాకే ఉందని అధ్యక్షుడు ట్రంప్ వాదిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన మరో ముందడుగు వేసి తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్'లో ఓ పోస్ట్ పెట్టారు. హర్మూజ్ పేరును 'ట్రంప్ జలసంధి' మార్చి ఓ మ్యాప్ ను ఆయన షేర్ చేశారు. ప్రస్తుతం హర్మూజ్‌లో అమెరికా బలగాల దిగ్బంధనంతో పాటు ఇరాన్ ఆంక్షలు అమల్లో ఉన్నాయి. దీంతో చమురు నౌకల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. తమ దేశ చమురుపై ఆంక్షలు తొలగించి, తమ ఆస్తులను విడుదల చేయాలని, దాడులకు ముగింపు పలకాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. తమ ప్రతిపాదనలకు ఒప్పుకుంటేనే హర్మూజ్‌లో స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం ఉంటుందని టెహ్రాన్ పదే పదే చెబుతోంది. శాంతి చర్చలకు ట్రంప్ నిరాకరించడంతో.. పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

కాగా చమురు రవాణాకు కీలక మార్గమైన హర్మూజ్ జలసంధి పేరును 'ట్రంప్ స్ట్రెయిట్' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మార్చేశారు! అందుకు సంబంధించిన ఒక మ్యాప్‌ను ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో శనివారం పోస్టు చేశారు. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ ప్రతిపాదించిన ఏడు రోజులు ఫ్రేమ్‌వర్క్‌ను ట్రంప్ తిరస్కరించినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ కీలక పరిమాణం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరాన్ యుద్ధంపై అమెరికా అధికారులు మధ్యవర్తులతో సానుకూల, నిర్మాణాత్మక సంభాషణలు జరుపుతున్నారని వైట్ హౌస్ తెలిపింది.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967